నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
22.11.2025

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.



# ప్రజలకు ఇబ్బంది కలవకుండా రోడ్డు పనులను చేపట్టాలి

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 126 – జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్ – మగ్దూం నగర్ మసీదు – పైపులైన్ రోడ్డు వరకు నూతనంగా నిర్మించనున్న రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అధికారులతో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మగ్దూం నగర్ మసీదు నుంచి బీరప్ప నగర్ మీదుగా పైప్ లైన్ రోడ్డు వరకు నూతనంగా చేపట్టనున్న రోడ్డు నిర్మాణం ద్వారా అవుట్ పోస్ట్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గడంతోపాటు త్వరగా గమ్యాన్ని చేరుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నాగోల్ పిఎంఆర్ కన్వెన్షన్ లో ఘనంగా సఖి బజార్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (నవంబర్21):**

నాగోల్ లోని పిఎంఆర్ కన్వెన్షన్ లో సఖి బజార్(దసరా దీపావళి ఎడిషన్) ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నూకల పద్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నాగోల్ లో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఎగ్జిబిషన్ పేరుతో స్థానికులకు అవసరమైన పలు రకాల వస్తువులను ఒక చోట చేర్చి ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నా. వారు ఇలాంటి ఎగ్జిబిషన్లు మరిన్ని ప్రాంతాలలో నిర్వహించి, వ్యాపార రంగంలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తరుణి, వెంకట్ మాధవరెడ్డి మాట్లాడుతూ..నాగోల్ పీఎంఆర్ కన్వెన్షన్ లో సఖి బజార్ పేరుతో ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేసి మహిళలకు అవసరమైన పలు రకాల వస్త్రాలు, దుస్తులు, వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో హ్యాండ్లూమ్, గోల్డెన్ డైమండ్స్, డిజైనర్ బోటిక్స్, హోమ్ డెకర్, ఫ్యాషన్ జ్యువెలరీ, ఎలక్ట్రానిక్స్, హోం మేడ్ స్నాక్స్, స్టేషనరీ, కిడ్స్ వేర్, హెల్త్ కేర్ ప్రొడక్ట్స్ ఇలా పలు రకాల వస్తువులతో దాదాపు 100 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎగ్జిబిషన్ శుక్రవారం, శనివారం రెండు రోజులు ఉదయం 10 గంటలనుండి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని స్థానిక, పరిసర ప్రాంతాల మహిళలు ఎగ్జిబిషన్ కి వచ్చి స్టాల్స్ ను సందర్శించి ఇక్కడ ఆఫర్లు వినియోగించుకోవాలని కోరారు.



# నిరుపేదలకు చేయూత

## దుప్పట్లు, స్వెటర్ల పంపిణీలో మహిళా సమాఖ్య సేవా స్పందన

### ఎంఆర్ఓ, ఏపీఎం సహకారంతో ఐదు వందల కుటుంబాలకు చలి నుంచి రక్షణ.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



ఎల్లారెడ్డి మండలంలోని అత్యంత నిరుపేద ఐదు వందల కుటుంబాలకు చలికాలంలో ఉపశమనం కలిగించేందుకు దుప్పట్లు (కంబళ్లు), స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ మహత్తర సేవలో మహిళా సమాఖ్య చురుకుగా పాల్గొని తమ మానవత్వాన్ని చాటుకుంది.మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో, వర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జి. సాయిబాబా సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ చలికాలంలో నిరుపేదలకు దుప్పట్లు అత్యవసరమని గుర్తించి, మహిళా సమాఖ్య కార్యవర్గం, సభ్యులు, సిబ్బంది వెంటనే విరాళాలు సేకరించారు.ఈ సేవా కార్యక్రమంలో ఎంఆర్ఓ ప్రేమ్ కుమార్, ఏపీఎం రామ్ నారాయణ గౌడ్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు పాపన్న, వర్ సంస్థ సిబ్బంది జి. సాయిబాబా, ఐకేపీ సిబ్బంది సమక్షంలో దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేశారు. సహాయం అందుకున్న నిరుపేదలు మహిళా సమాఖ్య సేవకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 26న మోగనున్న పంచాయతీ నగారా

# రెండ్రోజుల్లో రిజర్వేషన్ల ఖరారు!

**షెడ్యూల్ జారీకి ఎన్నికల సంఘం కసరత్తు ఎన్నికల్ని సమర్థవంత నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి**

**ఎన్నికలకమిషనర్ రాణికుముదిని అధికారుల సమీక్ష లో ఆదేశాలు**

**డిసెంబర్ 23న తుదిఓటరు జాబితా పోలింగ్ కేంద్రాలవారీగా ప్రచురణ**

**మూడు రోజుల గ్యాప్‌తో మూడు విడతల్లో పోలింగ్ నిర్వహణ డిసెంబర్ 11,14,17 తేదీల్లో పోలింగ్ కు నిర్ణయించినట్టు సమాచారం.**

**ప్రజాపాలనవారోత్సవాలకు కోడ్ ప్రతి బంధకమైతేషెడ్యూల్ మారేఅవకాశం**

**చెన్నూరిఅన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నగారా మోగించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సిద్ధమవుతున్నది. ఈ నెల 25 లేదా 26వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ముందస్తు గా చేపట్టాల్సిన చర్యలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని గురువారం తన కార్యాలయం నుంచి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గత షెడ్యూల్‌లో ప్రకటించినట్టుగా మూడు దఫాల్లో ఎన్నికలను నిర్వహిస్తారని తెలిసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 20–25 తేదీల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలుస్తున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించడానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాణికుముదిని ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఎస్ఈసీ కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి, పీఆర్‌ఆర్డీ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, డైరెక్టర్ సృజన, ఇతర ఎన్నికల సంఘం అధికారుల తో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణకు అనుగుణంగా తప్పులు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించడం, పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై రాణి కుముదిని పలు సూచనలు చేశారు. ఎన్నికల నిబంధన ప్రకారం పోలింగ్‌కు పోలింగ్‌కు మధ్య వ్యవధి గరిష్ఠంగా ఐదు రోజులు ఉండాలి. అయితే, రెండు దఫాల్లో పోలింగ్ నిర్వహిద్దామా? మూడు దఫాల్లోనా? అనే అంశం సమీక్షలో చర్చకు వచ్చినప్పుడు ఎక్కువమంది అధికారులు మూడు దఫాలకు మొగ్గుచూపడంతో మూడు రోజుల గ్యాప్‌తో మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించాలనే అభిప్రాయానికి ఎస్ఈసీ వచ్చినట్టు తెలుస్తున్నది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్‌కు నిర్ణయించినట్టు సమాచారం.

**డిసెంబర్ 23న తుదిఓటరు జాబితా పోలింగ్ కేంద్రాలవారీగా ప్రచురణ**

వచ్చేవారంలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు అనుగుణంగా ఎస్ఈసీ ముందుకు వెళ్తున్నది. అందులో భాగంగానే పంచాయతీల్లో ఓటరు జాబితా సవరణకు ఎస్ఈసీ బుధవారం షెడ్యూల్ ప్రకటించింది. గురువారం నుంచి ఓటర్ల అభ్యంతరాల స్వీకరణ, వార్డుల మ్యాపింగ్‌లో తప్పుల సవరణ చేపట్టనున్నారు. ఓటర్ల నుంచి అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను 22న జిల్లా పంచాయతీ అధికారులు పరిష్కరించనున్నారు. 23వ తేదీన తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలవారీగా ప్రచురిస్తారు.

**ప్రజాపాలనవారోత్సవాలకు కోడ్ ప్రతి బంధకమైతేషెడ్యూల్ మారేఅవకాశం**

ఒకవేళ డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు జరిగే ప్రజా పాలన వారోత్సవాలకు ఎన్నికల కోడ్ ప్రతిబంధకంగా మారుతుందని భావిస్తే ప్రభుత్వం షెడ్యూల్‌ను కూడా మార్చే అవకాశం లేకపోలేదని కూడా అధికారులు చెప్తున్నారు. కొందరు నేతలు డిసెంబర్ 9 తర్వాత ఈ ఎన్నికల నిర్వహించాలని ఇటీవల జరిగిన క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్ దృష్టికి తీసుకొచ్చారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తేనే 15వ ఆర్థిక సంఘం నుంచి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 3వేల కోట్లు విడుదలయ్యే అవకాశం ఉన్నది. ఎన్నికలను 3దఫాలుగా నిర్వహించాలని డీజీపీ శివధర్‌రెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు సూచించారు. గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఎలక్షన్ కమిషనర్ కుముదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డీజీపీతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**పీఆర్‌కు డెడికేటెడ్ కమిషన్ నివేదిక 42**











**రిజర్వేషన్ల కొనసాగింపుపై సందిగ్ధం.జీవోల జారీకి అవకాశం**



రాష్ట్రంలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి 25వ తేదీ వరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేను నిర్వహించగా, ఇందుకు సంబంధించిన డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇప్పటికే ప్రభుత్వానికి చేరింది. కమిషన్ నివేదిక ఆధారంగా గ్రామ పంచాయతీల్లో 50 శాతానికి మించకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవోలు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ జీవోలు వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ ఇచ్చిన జీవో 9, అలాగే 41, 42 జీవోలు కూడా సూపర్‌సీడ్ అవుతాయి. అయితే, 2019లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 22.3 శాతం, ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 9.8 శాతం రిజర్వేషన్లు పాటించారు. ఈ నేపథ్యంలో పాత పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తారా? లేక, పెరిగిన బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుతారా? అనేది తేలాల్సి ఉంది. అలాగే, గతంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు ప్రయత్నించగా కోర్టు అడ్డుకుంది. ఈ నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ అంశంపై స్పష్టత కరువైంది. గతంలో ఖరారు చేసిన రిజర్వేషన్ స్థానాలను కొనసాగిస్తారా? లేదంటే మార్పు చేర్పులు ఉంటాయా? అన్న విషయంలోనూ క్లారిటీ లేదు. అయి తే, శుక్రవారం జీవోలు ఇచ్చిన అనంతరం రెండు రోజుల్లో అధికారులు పంచాయతీల వారీగా, జనాభా ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేస్తారని సమాచారం. స్థానిక ఎన్నికల నిర్వహణపై ఈ నెల 24లోపు రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని హైకోర్టుకు తప్పనిసరిగా చెప్పాల్సి ఉన్నందున అప్పటిలోగా అన్నీ సిద్ధంచేయాలని అధికారులు భావిస్తున్నారు. 25 లేదా 26వ తేదీన పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఇవ్వాలని కసరత్తు చేస్తున్నారు.

# మహిళలు,పిల్లలు,వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మహిళలు,పిల్లలు,వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం...కామారెడ్డి: వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం,విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమని, వారికి గౌరవం, ఆరోగ్యం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధులు దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.మహిళలు, పిల్లలు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం 2025 థీమ్:' మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" అనే థీమ్ తో జిల్లా కేంద్రం లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం, విలువలు సమాజ నిర్మాణానికి అత్యంత ప్రాముఖ్యమని, వారికి గౌరవం, ఆరోగ్యం, భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వము అమలు చేస్తున్న వివిధ పథకాల పై ఆయన వివరించారు.

సమాజానికి అనుభవం, ధర్మం, విలువల ప్రతి రూపమని, వారి ఆరోగ్యం, భద్రత, గౌరవం ప్రభుత్వం సమాజం ఉమ్మడిగా కాపాడాల్సిన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థీమ్ మన ఆకాంక్షలు, మన శ్రేయస్సు, మన హక్కులు" వయోవృద్ధుల పాత్రను ప్రపంచవ్యాప్తంగా ఉన్నతంగా



ప్రతిబింబిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వయోవృద్ధులకు వివిధ రకాల క్రీడలలో గెలుపొందిన వారికి మెమో ంటోలు అందించారు.అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ప్రమీల,రెడ్ క్రాస్ సొసైటీ రాజన్న, తహసిల్దార్ జనార్ధన్, మాజీ గ్రంథాలయ చైర్మెన్ పున్న రాజేశ్వర్,విఠల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ , వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక సంయుక్త ఆర్గనైజింగ్ సెక్రటరీగా బట్టురాజు కే.బి.రాజు

## - నియమాక పత్రం అందజేసిన బేరి రామచందర్ యాదవ్.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా శుక్రవారం భట్టు రాజు కే.బి. శుక్రవారం రాజుని ఆర్గనైజింగ్ సెక్రటరీగా అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నియమించి నియమాక పత్రాన్ని అందజేయడం జరిగింది. బీసీ సంఘాలకు బీసీ మహిళ, యూత్ ప్రజలందరికీ సేవ చేసే భాగ్యం కలిగినందుకు రాజు కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది .ముఖ్యంగా రాజ్యాధికార దిశగా పయనిస్తున్న బీసీ ఐక్యవేదిక ప్రతి అంశంలోనూ ముందుండి పని చేస్తానని కార్యవర్గానికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తన సందేశంలో కే. బి. రాజు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యవర్గంలో అందరితో పాటు మీరు కూడా బాధ్యతగా పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీడియాను దృష్టిలో పెట్టుకొని వారికీ అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని. అర్హులైన బీసీ మహిళలకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో నుండి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. నిరుద్యోగులైన బీసీలకు ఆటో రిక్షాలు మంజూరు చేసి ప్రభుత్వం మాదుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 42% కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం పార్టీ పరంగా ఇస్తే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని చెప్పడం జరిగింది. ఈనెల 24వ తారీఖున గాంధీ భవన్ ముందు బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం ముందు శాంతి యుతంగా గాంధీగిరి గాంధీ అహింసా యితంగా చేసిన నిరసన ధర్నా కార్యక్రమం రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుచున్న ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి 33 జిల్లాల్లో బీసీలు ఎస్సీ ఎస్టీ మహిళలు యువత ప్రతి ఒక్కరు పాల్గొని ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. వార్డ్ మెంబర్ నుండి పార్లమెంటు మెంబర్ వరకు మన ఓట్లు మన చేసుకుంటే రాజ్యాధికారం వస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని 85 శాతం ఉన్న మనం అగ్రవర్ణాల మోచేతి నీళ్లు తాగటానికి ఆశించడం తగదు అడుక్కుంటే అధికారం రాదు.



గెలుద్దాం, నిలుద్దాం మన ఓట్లు మనం వేసు కుందాం మనదే రాజ్యాధికారం రాజ్యాధికారం వచ్చేవరకు పోరాటమే ఏకైక లక్ష్యంగా ఉద్యమమే ఊపిరిగా ముందుకు వెళ్దామని ఘంటా పదంగా తెలియజేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీకి సవాల్ విసురుతూ మేమెంతో మాకు అంత దమ్ముంటే 50% రిజర్వేషన్లు అమలు చేయాలని పార్లమెంట్ చట్టం ద్వారా 9 షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ ఖాయం చేయాలని కోరడం జరిగింది. నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా బట్టు రాజుకు ఆర్గనైజ్ సెక్రెటరీగా నియమిస్తూ పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు కేంద్రీయ విశ్వవిద్యాలయం సీనియర్ బీసీ నాయకులు జి రామచంద్రయ్య కే. బి. రాజు సంయుక్తంగా పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై కలెక్టరేట్ ఏఓ కు వినతి పత్రం అందజేత

**జర్నలిస్టుల అభివృద్ధి,సంక్షేమాల కోసమే టి డబ్ల్యు జె ఎఫ్ సంఘం నిరంతరం కృషి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.రాము, ఏ.శ్రీనివాస్ గౌడ్**

**నీలగిరి వార్త నవంబర్ 21**

**వనపర్తి జిల్లా ప్రతినిధి**

అక్రిడిటేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలి హెల్త్ కార్డు,రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలి పెండింగ్లోని ఇండ్ల స్థలాల కేటాయింపు చేపట్టాలి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జె.రాము ఏ. శ్రీనివాస్ గౌడ్ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఏఓకు వినతి రాష్ట్రంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,కొత్త అక్రిడిటేషన్, హెల్త్ కార్డులను ఇవ్వాలని టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జూటూర్ రాము,అక్కల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా కమిటీ సమావేశం స్థానిక టీఎన్జీవో కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జూటూరు రాము అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.అనంతరం అక్రిడిటేషన్, హెల్త్ కార్డులు,రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు,మహిళా జర్నలిస్టుల భద్రత,పెండింగ్ లో ఉన్న ఇండ్ల స్థలాల కేటాయింపు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ఏవో భాను ప్రకాష్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాము,శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు.టి డబ్ల్యు జె ఎఫ్ సంఘం జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమాల కోసమే నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.జీవో 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొంది భారీ సభ్యత్వంతో ముందుకు సాగుతున్న సంఘం అని పేర్కొన్నారు.రాష్ట్ర,జిల్లా కేంద్రాలలో ముఖ్యమంత్రి,మంత్రులు, కలెక్టర్ల కు వినతిపత్రాలు, దరఖాస్తులు ఇస్తూ సమస్యలను వారి దృష్టికి తెస్తున్నామని తెలిపారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ,మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక జర్నలిస్టులు అనేక ఇబ్బందులు,కష్టాలు పడుతున్నారని తెలియజేశారు. ఇండ్లు,ఇండ్ల




స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏడాదిన్నర కాలంగా అక్రిడిటేషన్లు స్టిక్కర్లతో కాలం వెళ్లదీస్తున్నారని, నూతన అక్రిడిటేషన్ కార్డులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన హెల్త్ కార్డులు ఎందుకూ పనికిరావడం లేదని, రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్కార్డులు ఉన్నాయన్నారు.వీటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు చికిత్స అందించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తు న్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, దాడుల నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్,న్యాయ, రెవెన్యూ,సమాచార,జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని కోరారు.ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదని, కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి,సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా రాష్ట్ర నాయకులు స్వామి, అశోక్ కుమార్,పూరి సురేష్ శెట్టి, వెంకటేష్, రవీందర్ గౌడ్,సి. బాబు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టం పై అవగాహన కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అవి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడానికి ఎవరూ లేని పక్షంలో ఓల్డ్ ఏజ్ హోమ్స్/ స్వచ్ఛంధ సంస్థల సహాయంతో సంరక్షించడం జరుగుతుందని, ట్రిబ్యునల్ లో దరఖాస్తు చేసుకున్న వారికి సహాయం అందించడం జరుగుతుందని, వయోవృద్ధుల దర ఖాస్తులను పోలీసు, రెవెన్యూ సిబ్బంది సానుకూల దృష్టితో చూడవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం సంబంధించిన విధి విధానాలు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధులు వెబ్సైట్ ద్వారా వారి సంరక్షణకు సంబంధించిన దరఖాస్తు, ట్రిబ్యునల్ కు అప్పీలు, ఎవిక్షన్ ఆర్డర్, అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ వెబ్సైట్ ద్వారా సీనియర్ సిటిజన్స్ యాక్ట్ చట్టాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. వయోవృదుల శారీరకంగా, మానసికంగా కలిగే ఇబ్బందులను ఫిర్యాదు చేయవచ్చని, రెవెన్యూ, పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని



తెలిపారు. అనంతరం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఖర్చు చేయాలని, ఏదైనా సలహాలు సూచనల కొరకు అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాతీయస్థాయిలో జల సంరక్షణలో భాగంగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ ను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వయోవృద్ధులను సత్కరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ పై ప్రత్యేక పాట పాడి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క రైతులతో ప్రవర్తించిన తీరును తీవ్రంగా

## ఖండించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ రామారెడ్డి మండలానికి నిన్న పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీమతి సీతక్క ని సన్న వడ్లకు బోనస్ ని ఇవ్వాలని అడగడానికి వచ్చిన రైతులతో ప్రవర్తించిన తీరును మరియు రైతులతో అసభ్యంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్. నిన్న రామారెడ్డి మండలానికి చేరుకుని అక్కడ రైతులతో మాట్లాడడం జరిగింది. వరి కోత తర్వాత కొన్ని వారాలుగా కల్లాల్లో ఉన్న ధాన్యంను కొనుగోలు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తమ సమస్యలను చెప్పుకుందామని వచ్చిన రైతుల పట్ల కర్కశంగా ప్రవర్తించిన మంత్రి సీతక్క. రైతుల బాధలను వినకుండా మీరు అసలు రైతులే కారని తాగి వచ్చి కావాలనే నన్ను అడ్డుకుంటున్నారని దూషిస్తూ అక్కడున్న రైతులపై కేసు పెట్టించడం జరిగింది. రామారెడ్డి రైతులను కలిసిన మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నాడు కెసిఆర్ గారి ప్రభుత్వంలో రైతును రాజు చేశారు.రైతులు పండించిన పంటలను సకాలంలో కొని వారి ఖాతాలలో డబ్బులను వారంలోపే జమ చేసేవారని గుర్తు చేసారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో తప్ప రేవంత్ రెడ్డికి రైతుల బాధలు కనబడవని ఆగ్రహం వ్యక్తం చేసారు. అమలు కాని హామీలను ఇచ్చి రైతులను మోసం చేసి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కాక రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు. రామారెడ్డి మండల పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీమతి సీతక్క రైతుల పట్ల ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని మరియు వెంటనే సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**నీలగిరి వార్త**

**సంపాదకీయం**

# నక్సల్స్ ఏరివేతే కాదు గిరిజనుల అభివృద్ధి ముఖ్యం

కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్దతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించు కోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పోరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్లకు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగిపోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్షా పదేపదే ప్రకటించారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారు గెలుపొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తన కుమారుడి విజయానికి కృషి చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## నిత్య అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఇవే అభివృద్ధికి తారకమంత్రం

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ఈరోజు 126 – జగద్గిరిగుట్ట డివిజన్ షిర్డీ హిల్స్ కాలనీలో సుమారు 42.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న ఎనిమిది సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య అభివృద్ధి, ప్రజా సంక్షేమం...ఇవే అభివృద్ధికి తారకమంత్రమని, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిర్డీ హిల్స్ అధ్యక్షులు బండ మహేందర్, జనరల్ సెక్రటరీ దినేష్ , కోశాధికారి కె.వినోద్ యాదవ్, శోభా నాయక్ , శైలజ ,సురేందర్ రావు, నగేష్, మేకల రమేష్ , రవి, అనిల్, రాజు,ప్రభాకర్ ,విష్ణు, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపులు గౌడ్, శశిధర్ ముదిరాజ్, బ్రహ్మానంద చారి, పాపిరెడ్డి, ఆజం, బ్రహ్మానంద చారి, బీఎస్ఆర్ నాని, మెట్ల శ్రీను, విఠల్ , నాగరాజు, ముంతాజ్, గిరి, మనోజ్, కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, హనుమంతు, సాయిలు యాదవ్, బీరప్ప యాదవ్, పండరి, సంతోష్ యాదవ్, బీరప్ప యాదవ్, పండరి యాదవ్, హనుమంత్ యాదవ్, క్రిష్ణ, శ్రవణ్, నాగేందర్ యాదవ్, మహిళా నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇలియాస్ షరీఫ్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, సభ్యులు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మియాపూర్ 108 కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇలియాస్ షరీఫ్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ వారిని కలసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అలాగే మియాపూర్ 108 సభ్యుడు ప్రగతి ఎంక్లేవ్ నివాసితులు అబ్బూరి పెద్దబాబు పుట్టినరోజు సందర్భంగా ఇలియాస్ షరీఫ్ , డి ఎస్ ఆర్ కే ప్రసాద్ లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించడంజరిగినది. మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు ఎం.ఆర్.కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, బాలు, పవన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, మధు లు ఇలియాస్ షరీఫ్ కు పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## ఆదివారం మియాపూర్ లక్ష్మి నగర్ కాలనీలో మెగా ఉచిత వైద్య శిబిరం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

PRASADS FOUNDATION MIYAPUR: HYDERABAD

మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో ప్రసాద్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 23 తారీఖు ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుంచి మెడికోవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో గుండె,జనరల్, క్యాన్సర్ , గైనకాలజిస్ట్ , పిడియాట్రిక్, కంటి పరీక్షలు, దంత వైద్య శిబిరం, ఈసీజీ , 2డి ఎకో , బీపీ , రక్త పరీక్షలు, షుగర్, కాన్సర్ సంబంధించిన ఉచిత పరీక్షలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ లు విలేఖరుల సమావేశంలో తెలిపారు.

# డిజిటల్ మాధ్యమాలకు బలవుతున్న బాల్యం

మాధ్యమాలకు అలవాటు పడకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదే

మాధ్యమాలకు కాకుండా వేరే కార్యకలాపాల వైపు మళ్లిస్తే అనేక సమస్యలు దూరం

**నీలగిరి వార్త నవంబర్ 21 వనపర్తి**

**జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్**




చదువుకుంటూ ఆడుకుంటూ హాయిగా కాలం గడపాల్సిన వయసులో చిన్నారులు నిద్రహారాలు కూడా మర్చిపోయి సెల్ ఫోన్ చేతిలో ఉంటే చాలు డిజిటల్ మాధ్యమాలకు బలైపోతున్నారు. చిన్నారులు గత కొన్ని సంవత్సరాల నుండి చిన్నారులో ఈ ధోరణి బాగా ప్రబలుతుంది. దేశంలోనే చిన్నారులంతా ఎక్కువ శాతం మంది చిన్నారులు 24 గంటల పాటు టీవీలు సెల్ ఫోన్లు ఇతర డిజిటల్ మాధ్యమాలను చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. మారుతున్న కాలంతో పాటు ఇంటర్నెట్ ఆధునిక సాంకేతిక అందుబాటులో ఉండటమే దీనికి కారణం అని అధ్యయనాలు చెబుతు న్నాయి. డిజిటల్ మాధ్యమాలకు బానిసలవుతున్న చిన్నారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని విపరీతంగా వాడుతూ దానిపై ఆధార పడటమే స్క్రీన్ అడిక్షన్ అంటారు. ఒక్క మాటలో చెప్పాలి అంటే అది ఒక వ్యసనం రోజువారి కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం పడుతున్నప్పటికీ ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం ఎక్కువగా పెరుగుతుంది. ముఖ్యంగా పని ప్రదేశంలో విద్య సంస్థలో వీటి అవసరం ఎక్కువ సామాజిక సంబంధాలు పెంచుకోవడానికి కూడా వీటిపైనే ఆధారపడుతున్నారు. రెండేళ్లు నిండకముందే దేశంలో 52% మంది చిన్నారులు రోజుకు రెండు గంటలకు పైగా డిజిటల్ మాధ్యమాలకు దాసోహ మంటున్నారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే 15–18 నెలల వయసున్న పిల్లలల్లో సైతం 88% మంది రోజుకు గంటకు పైగా స్క్రీన్ ఆధారిత మీడియాకు అలవాటు పడుతున్నారు. సంవత్సరంనర వయసు కూడా రాకముందే ఇలా డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడటం వారి శారీరక మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా మయోపియా (దూరపు వస్తువులను స్పష్టంగా చూడలేకపోవడం) నిద్రలేమి వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఇలాంటి పిల్లల్లో ఎదుగుదల సమస్య కూడా ఎదురవుతుంది. ఎన్నో అనర్థాలు ఇంకా యువత గురించి చెప్పనక్కర్లేదు వారిలో 14–25 వయసులో వారు శారీరక శ్రమకు దూరమవుతూ మానసిక ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. ఆందోళన,నిరాశకు గురవుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధిచెందడంతో ఇవాళ పిల్లలకు మునివేళ్లపై ఎంతో సమాచారం అందుబాటులో ఉంటుంది. విచారకరమైన విషయం ఏమిటంటే ఏ సమస్యకైనా పరిష్కారం ఎక్కువ భాగం మన చుట్టూ ఉన్న డిజిటల్ స్క్రీన్లలోనే లభిస్తుంది. పిల్లలు ఎక్కువ సమయం డిజిటల్ మాధ్యమాలకు అలవాటు పడకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులదే చిన్నారులను వేరే కార్యకలాపాల వైపు మళ్లిస్తే అనేక సమస్యలు దూరం అవుతాయి. ఇతర కార్యకలాపాలు అంటే ఒక గంట పాటు ఆటలు ఆడాలి,తగినంత సమయం నిద్రపోవాలి,స్కూల్ వర్క్ చేసుకోవాలి,భోజనానికి ఇతర హాబీలకు కుటుంబంతో గడపడానికి సమయాన్ని కేటాయించాలి,భోజనం చేసేటప్పుడు ఫోను టీవీ ఉపయోగించకుండా చూడాలి తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రీడలు, కళలు వంటి వాటిపై ఆసక్తి కలిగించాలి, మానవ సంబంధాలు పెంచుకునేలా ప్రోత్సహించాలి,ఫోను టీవీ చూస్తుంటే మధ్యలో కొంత విరామం ఇచ్చేలా చూడాలి.

# ముదిరాజ్ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం శుభాకాంక్షలు

## మత్స్య సహకార సంఘం సంద. చెన్నకేశవులు

**నీలగిరి వార్త నవంబరు 21 వనపర్తి**

**జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్**

ముదిరాజ్ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ముదిరాజుల అందరికీనా హృదయపూర్వక శుభాకాంక్షలు ముదిరాజ్ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో నాలుగు ప్రధాన అంశాలు ముదిరాజ్ కమ్యూనిటీ (సాధారణంగా బీసీ వర్గంలో చేర్చబడింది) ప్రధానంగా సామాజిక, రాజకీయ,ఆర్థిక,విద్యా రంగాలలో అనేక సమస్యలను ఎదుర్కొంటోంది.

**1.రిజర్వేషన్ల వర్గీకరణ సమస్య**

బిసి–డి నుండి బిసి–ఎ కు మార్పు కోసం పోరాటం ముదిరాజ్ కమ్యూనిటీని వెనుకబడిన తరగతుల (బిసి) వర్గీకరణలో గ్రూప్ 'డి' నుండి ఆర్థికంగా మరియు సామాజికంగా మరింత వెనుకబడిన వర్గాల కోసం కేటాయించిన గ్రూప్ 'ఎ' లోకి మార్చాలని దశాబ్దాలుగా పోరాడు తున్నారు. అదేవిధంగా'డి' గ్రూప్‌లో ఉన్నందున, ఇతర పెద్ద కులాలతో పోటీ పడాల్సి వచ్చి, విద్య మరియు ఉద్యోగాలలో తమ జనాభాకు తగిన న్యాయమైన వాటా (అనుపాత ప్రాతినిధ్యం) పొందలేకపోతున్నారు. ఈ వర్గీకరణ మార్పు కోసం ప్రభుత్వం ఉత్తర్వులు (జి.ఓ.లు) వచ్చినా, న్యాయపరమైన వివాదాల వల్ల అవి అమలు కాలేదు.

**2.సాంప్రదాయ వృత్తి హక్కుల వివాదం**

మత్స్యకారుల హక్కులు ముదిరాజ్ కులస్థులు తమ సాంప్రదాయ వృత్తి అయిన మత్స్యకారుల సముదాయంలో భాగమని గుర్తించి,చేపల వేట మత్స్య సహకార సంఘాలలో సభ్యత్వం మరియు జలాశయాలపై పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వర్గాన్ని మత్స్యకారులుగా పూర్తిస్థాయిలో గుర్తించడంలో ఆలస్యం లేదా వివాదాల కారణంగా,వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక భరోసా,మత్స్య పరిశ్రమకు సంబంధించిన పథకాలు మరియు రిజర్వేషన్ ప్రయోజనాలు సరిగా అందడం లేదు.

**3.రాజకీయ ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం**

ముదిరాజ్ కమ్యూనిటీ జనాభా పరంగా పెద్దదిగా ఉన్నప్పటికీ, చట్టసభలలో ఎమ్మెల్యేలు,ఎంపీల రూపంలో లేదా ప్రభుత్వంలో ముఖ్యమైన పదవులలో తగిన రాజకీయ ప్రాతినిధ్యం సాధించలేక పోతున్నారు. రాజకీయ అధికారం మరియు నాయకత్వ చైతన్యం లోపం కారణంగా, తమ సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకువెళ్లి పరిష్కరించు కోవడంలో వెనుకబడుతున్నారు. దీనివల్ల వారి సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయింపులు కూడా సరిగా ఉండటం లేదని ఆరోపిస్తున్నారు.

**4.సంఘాల మధ్య ఐక్యత లోపం మరియు ఆర్థిక వెనుకబాటుతనం**

రాష్ట్ర స్థాయిలో మరియు ప్రాంతాల స్థాయిలో ముదిరాజ్ సంఘాలు వేర్వేరుగా ఉండి,ఒకే లక్ష్యం కోసం ఐక్యంగా పోరాడటంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పాటు, సమాజంలో చాలా మంది ఇప్పటికీ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు.



సంఘాల మధ్య ఏకత్వం లేకపోవడం వలన ప్రభుత్వ నిర్ణయాలపై ప్రభావం చూపలేకపోతున్నారు. అలాగే,ఆర్థిక వెనుకబాటుతనం కారణంగా ముదిరాజ్ పిల్లలు ఉన్నత విద్య, సాంకేతిక కోర్సులను అభ్యసించలేకపోతున్నారు, ఫలితంగా వారి సామాజిక,ఆర్థిక పురోగతి మందగిస్తోంది.

**వై శాఖపూర్.మత్స్య సహకార సంఘం సంద చెన్నకేశవులు**

# కుత్బుల్లాపూర్ లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలు

ఐక్యతతో ముదిరాజ్ హక్కులు సాధించుకుందాం.

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు.

**నీలగిరి ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ చౌరస్తాలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం సంఘ మత్స్యకారుల ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను పెద్ద ఎత్తున పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం మహాసభ నాయకులు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా గుమ్మల స్వామి, కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని కులాలతో పోలిస్తే మత్స్యకారులు అధికంగా ఉన్నారని, ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులకి ప్రభుత్వం 1000కోట్ల నిధులు సమకూర్చాలని, తెలంగాణ మత్స్య శాఖకి 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులను వెంటనే ఆదుకోవాలని, సామాజికంగా వెనుకబడి ఉన్న ముదిరాజులను తక్షణమే బిసి- డి నుండి బిసి- ఎ మార్చాలని,బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పించి,అందులో ముదిరాజులకు జనాభా ప్రతిపాదికన ఎక్కువ సీట్లు కేటాయించాలని, ప్రతి సొసైటీ కి ఉచిత చేప పిల్లల పంపిణీ పేరుతో నాసిరకం చేపలను పంపిణీ చేస్తున్నారు దానికి బదులుగా నగదు బదిలీ చేయాలని,రాష్ట్రంలో మత్స్యకారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా పోరాటం చేద్దామని, మనమందరం ఐక్యతతో మన హక్కులను సాదించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల స్వామి ముదిరాజ్ , ఆగం పాండు ముదిరాజ్, కోల రవీందర్ ముదిరాజ్, పెంటయ్య ముదిరాజ్, గుమ్మడి మధుసూదన్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు రామకృష్ణ ముదిరాజ్, సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్, గరిగే శేఖర్ ముదిరాజ్, మానయ్య ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, బక్కని పాండురంగ ముదిరాజ్, తోదేటి సత్యం ముదిరాజ్, గంజి ఉదయ్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్, శివ ముదిరాజ్, కృష్ణవేణి ముదిరాజ్, నాగమణి ముదిరాజ్, పద్మా ముదిరాజ్, రవి ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, శ్యామ్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, భాస్కర్ ముదిరాజ్, లింగం ముదిరాజ్, ప్రకాష్ ముదిరాజ్ పెద్ద ఎత్తున సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములు కబ్జాల నుంచి స్వాధీనం చేసుకోవాలి

బిజెపి నాయకులు ఆకుల సతీష్

**నీలగిరి ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

దుండిగల్ మండల్ పరిధిలో మల్లంపేట్, సర్వేనెంబర్ 170/1 నందు రెండు ప్రాంతాలో ప్రభుత్వ భూములు ఆక్రమణ మరియు అక్రమ నిర్మాణాలు చేసి ప్రజలకు అమ్మకం చేస్తున్న కొందరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బిజెపి నాయకులు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. బాచుపల్లి వైపు 22 ఎకరాలు ఆక్రమణ ,అక్రమ నిర్మాణాలు కూల్చివేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవా లని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజు తండ్రి పేరు పై 166/23 బరంపేటలో నందు గెస్ట్ హౌస్ నందు ప్రభుత్వాన్ని కీ చెందిన ఎకరం ప్రభుత్వ భూమి ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 170 మల్లంపేట్ నందు గత ఎమ్మార్వో మతిన్ వచ్చిన నుండి జాకీర్ అనే వ్యక్తి దాదాపూ 18 ఎకరాలు ఆక్రమించుకొని ప్లాట్లుగా చేసి ప్రజలకు అమ్మడమే కాకుండా, అక్రమ నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్స్ మంజూరు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అంతే కాకుండా ఇదే సర్వే నెంబర్లు(170/1) బాచుపల్లి బౌండరీ నానుకొని 22 ఎకరాలు ఆక్రమణ, అక్రమ నిర్మాణాలను కూల్చివే యాలని ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరడం జరిగింది.. అంతేకాకుండా బౌరంపేట సర్వే నెంబర్ 166/23 నందు 3.05 ఎకరాల ఎక్స్ సర్వీస్ మెన్ భూమి నిబంధనలకు విరుద్ధంగా టిఆర్ఎస్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తన తండ్రి పేరు పైన



నిబంధనలకు విరుద్ధంగా (10574/2014) రిజిస్ట్రేషన్ చేసుకోవడం కాకుండా, జీవో నెంబర్ 307/2013 విరుద్ధంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీకి అనుకూలంగా పనిచేయడమే కాకుండా 2023లో ఎన్ఓసికి అప్లై చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్ఓసి ఎలా మంజూరు చేశారని దానిపై విచారణ జరపాలని మరియు అనుమతులు లేకుండా గెస్ట్ హౌస్ నిర్మాణం గెస్ట్ హౌస్ నందు మూడు ఎకరాల కన్నా అదనంగా మరొక ఎకరం ఆక్రమణపై తక్షణమే సర్వే చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న ఈ ప్రజా ప్రతినిధి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో కి ఆధారాలుతొ సహా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, పాండు, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతరరాష్ట్ర షోటకన్ కరాటే ఛాంపియన్ సాధించిన దేవరకొండ జే కే ఏ ఐ అసోసియేషన్

దేవరకొండ నీలగిరి వార్త

అంతరరాష్ట్ర షోటకన్ ఛాంపియన్ షిప్ 2025 నిర్వహించిన షోటకన్ అసోసి యేషన్ ఈ నెల 16న నకరకల్ లో నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు గాను కరాటే మాస్టర్ శ్రీను ఆధ్వర్యంలో దేవరకొండ నుండి జే కే ఏ ఐ ఐఅసోసియేషన్ విద్యార్థులు పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా దేవరకొండ లో నిర్వహించిన అభినందన సభ లో స్థానిక ఎస్సై రాజు గ్రాండ్ ఛాంపియన్ షిప్ ఫైనలిస్ట్ గా గెలుపొందిన శివరామరాజును అభినదించి కప్ ని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కరాటే వల్ల మానసిక ఉల్లాసం, శరీర దారుద్యం పెరుగుతుందని విద్యార్థులు ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని నా తోడ్పాటు ఎల్లపుడు ఉంటదని అభినందించారు.ప్రథమ స్థానం గెలుపొందిన వారు సమన్వి, జెనిష, వివాంక్, సాత్విక్, నికిల్,వెన్నెల,దేవ, జయాన్ష్ వేదిక్,సారిబ,చైత్రిక ,శాన్విక, త్రిశూల్ , సాయి ప్రశాంత్, అభిష, రాజ్ కుమార్, శివ రామ రాజు, అనంత లక్ష్మీ, అక్షయ,నవాజ్,ద్వితీయ స్థానం లో హరిదీప్ , హారణ్య ,హప్స, చరణ్, సాయి వర్ధన్ చారి, నందీశ్వర్ , దినేష్, తృతీయ స్థానంలో అనిల్, సందీప్, అరుష్ , బినిత్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఎక్సజ్ ఎస్సై నర్సింహా,సీనియర్ జర్నలిస్ట్ ముసిని



అంజన్, ఆర్కె ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ, ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయకుమార్, రాజా, కరాటే మాస్టర్స్ వెంకట్, ఆకాష్, అంజి,రఫీ, కబడ్డీ మాస్టర్ చరణ్, జగన్, రాము మరియు విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో ఘనంగా ముగిసిన చారిత్రక రేజంగ్ల రాజ్ కలశ యాత్ర

## అమరుల త్యాగాలకు నివాళి

దేవరకొండ నీలగిరి వార్త

అహీర్ రెజిమెంట్ సాధనే లక్ష్యంగా ఉక్కు సంకల్పంజాతీయ స్థాయిలో తెలంగాణ యాదవ సంఘం.న్యూఢిల్లీ, నవంబర్ 18దేశవ్యాప్తంగా యాదవ జాతిని ఒకే తాటిపైకి తెస్తూ, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ చేపట్టిన చారిత్రక "రేజంగ్ల రాజ్ కలశ యాత్ర" నవంబర్ 18, 2025న దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అత్యంత ఘనంగా ముగిసింది. అహీర్ రెజిమెంట్ సాధనే ఏకైక లక్ష్యంగా సాగిన ఈ యాత్ర ముగింపు కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి యాదవ సంఘం నేతలు, యువకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై, తమ సంఘీభావాన్ని తెలిపారు.తెలంగాణ నాయకత్వానికి జాతీయ గుర్తింపు:ఈ యాత్ర విజయంలో తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం కీలక పాత్ర పోషించింది. సంఘ పెద్దలు ముఖ్యంగా యశ్వంత్ రాజ్ యూత్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో మాజీ సైనికుల విభాగం కన్వీనర్ శ్రీ జక్కుల శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షణలో ఈ యాత్ర తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా సాగి, అనంతరం వివిధ రాష్ట్రాల మీదుగా న్యూఢిల్లీకి చేరుకుంది. యాత్రను విజయవంతం చేయడంలో సంఘ పెద్దలు చూపిన అంకితభావం, కృషిని జాతీయ నాయకత్వం గుర్తించింది. ఈ సందర్భంగా.



# పెండ్లిపాకల చెరువులో చేపపిల్లల విడుదల చేసిన దేవరకొండ - ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ నీలగిరి వార్త

ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొండమల్లెపల్లి మండలం పెండ్లిపాకల గ్రామంలో నేడు మత్స్య శాఖ నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ గంగా పూజ నిర్వహించి, అనంతరం చెరువులో చేపపిల్లలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్య కారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెండ్లిపాకల చెరువులో మొత్తం 9 లక్షల చేపపిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. మత్స్య కారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, చేపల సంపదను పెంపొందించి వారి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా పలు పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులలో ఒక కోటి 30 లక్షల చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.పెండ్లిపాకల చెరువు రొయ్యల పెంపకానికి అనువైనది కావడంతో ఈ ఏడాది రొయ్య పిల్లలను కూడా విడదల చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కారులకు అవసరమైన వలలు, పడవలు, వాహనాలను ప్రభుత్వం తరఫున అందజేసి వారి జీవనోపాధిని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు ప్రాంతీయ మత్స్య కారులకు సౌకర్యంగా చాపల మార్కెట్ నిర్మాణం అతి త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.చేప పిల్లల పెంపకం ద్వారా ఈ ప్రాంత మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.అదేవిధంగా.రాబోయే మూడు సంవత్సరాల్లో ఎస్ఎల్బీసీ పనులను పూర్తి చేస్తామని తెలిపారు.650 కోట్ల రూపా



యల వ్యయంతో పెండ్లిపాకల ప్రాజె క్టును పునరుద్ధరించి ఈ ప్రాంతంలో సాగునీరు, తాగునీరు లభ్యతను పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరిం చారు.ఈ ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోయే రైతులకు పరిహారం త్వరితగతిన చెల్లిస్తామని పేర్కొన్నారు నిరాశ్రితులకు ఆర్ అండ్ బి ప్యాకేజీ కింద పునరావాసం కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడి రాజారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, టీపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, యాదగిరి, కాసర్ల వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ శక్రు నాయక్, జిల్లా సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రాచకొండ శ్రీనివాస్ స్వామి ఇరుముడి మహోత్సవం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ స్వామి ఇరుముడి మహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. విద్యానగర్ లోని రామలింగేశ్వర స్వామి ఆలయం నందు శుక్రవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో రాచకొండ శ్రీనివాస్ స్వామి ఇరుముడి కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించారు. పసుపర్తి కృష్ణమూర్తి స్వామి కూడ ఇరుముడి లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్, బెలిదె శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, మంచాల శ్రీనివాస్ గుప్త,వంగవీటి రమేష్, యామా సంతోష్, తేరేటపల్లి సతీష్ జూలకంటి నాగరాజు, శ్రీరంగం రాము, సోమ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయం కార్తీక మాస వేడుకలు

## పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ నీలగిరి వార్త

కార్తీకమాసం ముగింపు సందర్భంగా దేవరకొండ పట్టణంలోని స్థానిక శివాలయంలో నేడు ఘనంగా నిర్వహించిన మహాపూజ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి హారతులు సమర్పించారు.అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యే ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీకమాసంలో భక్తి తపస్సు, దానం అత్యంత పున్యప్రదమని, దేవాలయాల్లో నిర్వహించే ఈ శుభకార్యాలు ప్రజల్లో ఆధ్యాత్మికత పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పానుగంటి మల్లయ్య ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న ,కోశాధికారి సముద్రాల నరహరి, మార్కెట్ కమిటి చైర్మన్ జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, టీపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, పానుగంటి మల్లయ్య, శీల వెంకన్న, కర్నాటి పురుషోత్తం, బెజవాడ నరేందర్, దామర కుమార్, గోవిందు శ్రీనివాసులు, కొత్త సుబ్బారావు , గోవిందు కొండయ్య



,బిక్కుమల్ల లక్ష్మీనారాయణ ,సముద్రాల కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి, నీల పాండరయ్య, గట్టుమోహనయ్య, గందె మురళి, సురభి కృష్ణమూర్తి , దామెర విజయ, దామెర ధనలక్ష్మి, సముద్రాల రేణుక, వద్దేపల్లి గీత ,సాధు లక్ష్మీ సముద్రాల చంద్రకళ, కర్నాటి హరిత, గోవిందు లలిత, శీల పద్మ , సముద్రాల రాజేశ్వరి, కర్నాటి రాజ్యలక్ష్మి, మారం శాలిని, నాళ్ల విజయ, మారం అంజమ్మ , సూపర్వైజర్ కే .రాము, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీ హామీ-అదే

## చేనేత రుణ మాఫీదువ్వ నవీన్

## ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి

నీలగిరి వార్త / నల్గొండ జిల్లా బ్యూరో/ నవంబర్ 21



నారాయణపురం :కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత రుణ మాఫీ చేస్తా అని చెప్పి రెండు సంవత్సరాలు అయినా,ప్రభుత్వనికి సంవత్సరానికి ఒక సారి సంబరాలు చేసుకోవడానికి బడ్జెట్ ఉందని, మరీ చేనేత రుణ మాఫీకి లేదా అని ఆమ్ ఆద్మీ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రిక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా అయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలు డిసాల్వ్ అయ్యి పది సంవత్సరాలు అయినా, ఇంకా ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించడం లేదు అని అన్నారు. తెలంగాణ చేనేత శాఖ మంత్రి తుమ్మల మొద్దు నిద్రలోనించి ఇకనైనా మేలుకోవాలని అయన ఏద్దేవా చేశారు.

# శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాస ముగింపు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాసం ముగింపు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున భక్తుల గోత్రనామాలతో స్వామివారికి వినిపించి అభిషేకాలు నిర్వహించారు. మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన పార్వతీ పరమేశ్వరులకు వడి బియ్యం పోయాగా మహా నివేదన మంగళహారతి నిర్వహించారు.సాయంకాలం కోనేటి దీపారాధన అత్యంత వైభవంగా వందలా దిమంది భక్తులచే నిర్వహించారు. మధ్యా హ్నం అన్నప్రసాదాన్ని అందించి సాయం కాలం దీపాలతో శివలింగఆ ఆకృతిలో అందంగా అలంకరించిన ముగ్గురు మహి ళా విజేతలకు ప్రత్యేక బహుమ తులను గోవిందు శ్రీనివాసులు-పద్మ,సహజ కిడ్స్ ప్రిన్సిపాల్ సముద్రాల రేణుక-నరసింహ బహు మతులు అందజేశారు. సాయం కాలం అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న, కోశాధికారి సముద్రాల నర హరి, నీల పాండరయ్య , మున్సిపల్ మాజీ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, బెజవాడ నరేందర్, దామెర కుమార్, గోవిందు శ్రీనివాసులు, గోవిందు కొండయ్య, కర్నాటి పురుషోత్తం, బిక్కుమల్ల లక్ష్మీనారాయణ, కొత్త సుబ్బారావు ,శ్రీనివాస్ రెడ్డి సముద్రాల కృష్ణయ్య,



గట్టు మోహనయ్య, గందె మురళి, సురభి కృష్ణమూర్తి, సూపర్వై జర్ రాము, గోవిందు శైలజ, గోవిందు లలిత, సముద్రాల చంద్రకళ, వద్దేపల్లి గీత , దామెర విజయ, మారం అంజమ్మ, మారం శాలిని, గోవిందు పద్మ ,శీల పద్మ, సముద్రాల రాజేశ్వరి, సముద్రాల రేణుక, నాళ్ళ విజయ, సాదు లక్ష్మి, దామెర ధన లక్ష్మి, ముసిని నాగలక్ష్మి, సముద్రాల రజిని, కర్నాటి రాజ్యలక్ష్మి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## ఎస్సై బి ప్రవీణ్ కుమార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 21



మునగాల:రైతులు పండించిన పంటలను పంట చేనులో మాత్రమే అరబోసుకోవాలని రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,కొంతమంది రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రధాన రహదారులపై, గ్రామాల్లోని అంతర్గత రోడ్లపై ఆరబెట్టడం వలన రాత్రిపూట ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతు సోదరులు తమ ధాన్యాన్ని రహదారులపై కాకుండా గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలలో ఆరబెట్టుకోవాలని కోరారు.

# మా వాటా మాకు కావాలి

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి. రాజకీయ పార్టీలు బీసీల పట్ల తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి.

## లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ మధుమేహన్ కి వినతిపత్రం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన నాయకులు.అనంతరం మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు కేటాయించిన తర్వాతే,ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించింది,దానికి అనుగుణంగా బీసీల వాటా బీసీలకు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు జరపాలని,పార్టీ గుర్తులు లేని సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల పరంగా రిజర్వేషన్లు కేటాయిస్తామని మాయమాటలు చెప్పి బీసీలను నయవంచన చేస్తున్నారన్నారు.అసెంబ్లీలో పెట్టిన బిల్లుని ఆమోదించాల్సిన గవర్నర్ పెండింగ్ లో పెట్టడం,కేంద్ర ప్రభుత్వం అయిన బీజేపీ బీసీలను నిర్లక్ష్యం చేస్తుందని,దీనికి తోడు అగ్ర వర్ణాల నాయకుడైన కిషన్ రెడ్డి,రామచందర్ రావ్ లు పార్టీ పరంగా టికెట్లు ఇస్తామని చెప్పడం వారి నిరంకుశ ధోరణిని తెలియచేస్తుందన్నారు.స్థానిక



ఎన్నికల్లో అగ్రవర్ణాల పెత్తనమే లక్ష్యంగా కుట్రలు చేస్తున్నారని,రాజ్యాంగ పద్ధతిలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 9వ షెడ్యూల్లో చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలన్నారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమం తరహాలో నిరసనలు వ్యక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు నీల నాగరాజు,కుంబాల లక్ష్మణ్,సాప శివరాములు, కొత్తపల్లి మల్లన్న,బాజ లలిత,మంజుల,రాజేందర్,రమేష్,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఇన్స్పెక్టర్లు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీచేశారు. బదిలీ అయిన వారిలో మామూనూర్ ఇన్స్పెక్టర్ ఓ రమేష్ వి. ఆర్ బదిలీ కాగా, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ఈ. శ్రీనివాస్ మామూనూర్ కు బదిలీగా,వి. ఆర్ లో విధులు నిర్వహిస్తున్న ఏ. ప్రవీణ్ ఐ టీ కోర్ సెల్ బదిలీ అయినారు.

# వరంగల్ కూరగాయల మార్కెట్ కొత్త షెడ్లలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

షెడ్ లోనీ లైట్లను ప్రారంభించిన.

వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ కూరగాయల మార్కెట్లో ఇటీవల నిర్మించిన 8ఐ8, 6ఐ6 రిటైల్ ప్లాట్ల షెడ్లలో కరెంట్ లైట్లు లేకపోవడం వల్ల వ్యాపారస్థులు, వినియోగదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతుండడంతో కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ పాటు కమిటీ సభ్యులు ఈ సమస్యను ఏఎంసీ ముఖ్య కార్యదర్శి మల్లేశం దృష్టికి తీసుకెళ్లారు.సమస్యపై వెంటనే స్పందించిన కార్యదర్శి మల్లేశం సూచనల మేరకు శుక్రవారం నూతన లైట్లను ఆ షెడ్లలో ఫిట్ చేయించారు దీంతో వ్యాపారులు, కొనుగోలందారులు ఇబ్బందులకు తెరపడి మార్కెట్ కార్యకలాపాలు సజావుగా కోనసాగుతాయి అని సంతోషం వ్యక్తం చేశారు. లైట్లను మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్, జారతి రమేష్, కర్ర వెంకటేశ్వర్లు, పరుష గోపి, మల్లూరి బాబురావు, కాసర్ల రాజు, పరుష వీరన్న, జారతి వెంకటేశ్వర్లు, మీసాల ప్రకాష్, బత్తుల నవీన్, కారు హరి, బబ్బురి నాగరాజ్, పొక్కుల రజనీకాంత్ తో పాటు మార్కెట్ సెక్రటరీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు





# విజయవంతంగా ముగిసిన ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ

జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి

ధన్యవాదాలు తెలిపిన ఆర్మీ అధికారులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పది రోజులపాటు నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. డిడిజి( స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్ చెన్నై, డైరెక్టర్ రిక్రూటింగ్ ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో పది రోజులపాటు రాష్ట్రంలోని 33 జిల్లాలకు అభ్యర్థులు ఆర్మీ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులు కాగా హనుమకొండ జేఎన్ఎస్ లో రన్నింగ్, ఫిజికల్ ఫిట్ నెస్, మెడికల్ టెస్టులను నిర్వహించారు. ఆర్మీ అధికారులు చేపట్టిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల జేఎన్ఎస్ లో వివిధ శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లను చేశారు. ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పాటు నందించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను కల్నల్ సునీల్ యాదవ్, మేజర్ ప్రకాష్ చంద్ర రాయ్ ప్రకాష్, ఇతర అధికారులు కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కు ఆర్మీ అధికారులు జ్ఞాపికను అందజేశారు.



# బయో మిథనైజేషన్ ప్లాంట్ పోతన నగర్ సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్, ఉర్సు గుట్ట ఎస్ టి పి ,అమ్మవారి పేట ఎస్ టి పి లను.

సందర్శించిన ప్రాథమిక అంచనా మిషన్ సభ్యులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ క్లైమేట్ రెసిడెంట్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ ఇనిషియేటివ్ (టిజీ - సియుఆర్టిఐ) ఆధ్వర్యంలో "ప్రాథమిక అంచనా మిషన్"కు చెందిన సభ్యులతో కలిసి ప్రధాన కార్యాలయ ఆవరణ లో గల బయో మిథనైజేషన్ ప్లాంట్ ను, పోతన నగర్ లోగల సెకండరీ ట్రాన్స్ఫర్ స్టేషన్, ఉర్సు గుట్ట వద్ద గల ఎస్ టి పి తో పాటు అమ్మ వారి పేట లోగల ఎఫ్ ఎస్ టి పి కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించిన నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఈ సందర్భంగా ఉర్సు గుట్ట వద్ద గల ఎస్ టి పి కేంద్రం లో మేయర్ తో పాటు సౌత్ ఏసియా సభ్యులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం లో జాయింట్ డైరెక్టర్ సాయినాథ్, అదనపు డైరెక్టర్ ఫణి, ఎస్ ఈ సత్యనారాయణ, డిఈ లు కార్తీక్ రెడ్డి, రోజా రాణి ఏఈ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# టాలెంట్ టెస్టు ప్రారంభిస్తున్న ఎంఈఓ తదితరులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న

ఎంఈఓ మాట్లాడుతున్న ఎంఈఓ బీ

చలపతిరావు విద్యార్థులు శాస్త్రీయ

దృక్పథాన్ని అలవర్చుకోవాలి

మండల విద్యాశాఖ అధికారి బి

చలపతిరావు జన విజ్ఞాన వేదిక

చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం విద్యార్థులు మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతోపాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధి కారి బి చలపతిరావు, మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి సిహెచ్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం జన విజ్ఞాన వేదిక నేలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను వారు ప్రారంభించారు. టాలెంట్ టెస్టులో మండల వ్యాప్తంగా 17 ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగూడెం గెలుచుకోగా, ద్వితీయ స్థానాన్ని నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తృతీయ స్థానాన్ని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల గెలుచుకున్నాయి. ప్రైవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానాన్ని గౌతమ్



కాన్సెప్ట్ స్కూల్, ద్వితీయ స్థానాన్ని కొత్త కొత్తూరు ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్, తృతీయ స్థానాన్ని చెరువుమాదారం చైతన్య భారతి విద్యాలయం గెలుచుకున్నాయి. పోటీలలో గెలుపొందిన విజేతలకు జన విజ్ఞాన వేదిక వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష కార్యదర్శులు సుంతరమోని నాగార్జున, సిహెచ్ భాస్కర్ రెడ్డి, జిల్లా బాధ్యులు ఇ .వెంకటేశ్వర్లు, బి రవి, కన్నెగంటి వెంకటయ్య, జయరాజు, బి తిరుమల ప్రసాద్, పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# 27వ డివిజన్ లో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం 27 డివిజన్ లో ముదిరాజుల కుల దైవమైన శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ అర్బన్ జిల్లా అధ్యక్షులు బయ్య స్వామి, పెద్దమ్మ గుడి ఆలయ అధ్యక్షులు యటా సత్యనారాయణ ,చింతాకుల సునీల్ కుమార్, బాష్పాక సదానందం, పులి అనిల్, బలుసుకురి గోపి, పర్ష శ్రీనివాస్, కూరాకుల అనిల్, సిరబోయిన మహేష్ , చేలుకల రాజు, చెమ్మాలసాగర్, వెంకట్, వన్నాల రాజు, రమేష్, చింతాకుల రాధాకృష్ణ, సంగినేని శివ, గోవింద్, హాజరవగా జిల్లా అధ్యక్షులు భయ్యా స్వామి మాట్లాడుతూ ముదిరాజులను బీసీడీలో నుండి బీసీఏలోకి మార్చాలని రాష్ట్రంలో ముదిరాజ్ లే ఎక్కువగా ఉన్నారని కానీ వాళ్లు రాజ్యాధికారంలో వెనుకబడి ఉన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముదిరాజులను గుర్తించి సముచిత స్థానం కల్పించాలని తెలిపారు, స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ ముదిరాజులు ఏ పనిలోనైనా ముందుంటారని చెట్టు, పుట్ట, గుట్ట, తిరుగుతూ పాము తేలుకు భయపడకుండా ప్రకృతి సిద్ధంగా దొరికే పండ్లను, పువ్వులను సమాజానికి అందించడంలో ముదిరాజుల పాత్ర గణనీయమైనదని మాట తప్పని మడమ తిప్పని వ్యక్తులు ముదిరాజులని ఎవరికీ భయపడకుండా,



ఎవ్వరికి లొంగకుండా రాజ్యాధికారంలో సముచిత స్థానం కోసము బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసము ముందు వరుసలో ఉండి పోరాడుతామని తెలియజేశారు, ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘ మహిళా మణుల సహస్తాలతో ముదిరాజ్ జెండా ఆవిష్కరింప చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మహిళా మణులు లక్క ధనలక్ష్మి, యాల అరుణ ,బలుసుకురి వాణి, కళమ్మ ,మల్లికాంబ, సంధ్య, స్వరూప, శైలజ, రమేష్, జాంగో, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసి జిల్లాను ప్రగతి పథంలో నడపాలి

మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం

నాయక్.దిశా సమావేశానికి

హాజరైన ఎమ్మెల్సీ బస్వరాజు

సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి.. జిల్లాను ప్రగతి పథంలో నడపాలని మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు.శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.ముందుగా, ఇటీవల డిల్లీ లో దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి- 2 లో వరంగల్ జిల్లాకు మొదటి స్థానం దక్కిన నేపధ్యం లో డిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు కేంద్ర మంత్రి సి. ఆర్. పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన విషయమై దిశ వేదికగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజులు శాలువలు కప్పి అభినందించారు. జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతం గా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు గత జాన్ మాసంలో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశా సమీక్ష సమావేశంలో ప్రజాప్రతినిధులు నియోజక వర్గాల వారీగా గ్రామాలలోని వివిధ సమస్యలను మహబూబాబాద్ ఎంపీ సమక్షంలో పరిష్కరించిన అంశాలను క్లుప్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వ్యవసాయ విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల , జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్ , గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, జిడబ్ల్యుఎంసి, మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్), నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడిఏవై), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ( డి డి యు జి కే వై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్ బి ఎం జీ), ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, అమృత్ 2.0, 15వ ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ పోర్టల్ %వ% - నామ్, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పి ఎం ఈ జీ పి), శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ తదితర సంక్షేమ, అభివృద్ధి పథకాలు, వాటికి కేటాయించే నిధులతో కొనసాగుతున్న పనులపై క్షుణ్ణంగా సమీక్షించారు. కేంద్రప్రభుత్వం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు. ఇప్పటివరకు ఉన్న పురోగతి సమీక్షించి కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నాయి. అవి ప్రజలకు గ్రౌండింగ్ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. .కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు.దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి పేద కుటుంబాలకు, గిరిజన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలు చేరే విధంగా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అమలయ్యే విధంగా చూడాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ హాస్టల్స్లో వేడి నీటి కోసం గీజర్లు లేని హాస్టల్స్ జాబితాను పంపితే, త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.%ాజ, ాా, దీజ% నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం వద్ద ఖాళీగా ఉన్న భూములను కూరగాయల సాగుకు లీజు మీద ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా పండించిన కూరగాయలను ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్యక్రమాలకు సరఫరా చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరింతమంది



యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ 275వ ఆర్టికల్ కింద గిరిజన అభివృద్ధికి మరిన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, వరంగల్ జిల్లా పరిపాలన షెడ్యూల్డ్ ట్రైబ్ సంక్షేమానికి మంచి ప్రణాళికలు రూపొం దించినందున, వాటిని కేంద్రానికి పంపించి ప్రత్యేక బడ్జెట్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి మహిళా %-% శిశు సంక్షేమశాఖకు కూడా ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఎంజిఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పరిచి, సామాజిక సేవ దృక్పధం ఉన్న వ్యక్తులను కమిటీ మెంబర్లుగా ఎంపిక చేసి అందరికీ అందుబాటులోకి వైద్య సేవలు ఉండేలా షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించి క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అంధించాలని ఎంజీఎం సూపరింటెంట్ ఆదేశించారు తెలంగాణలోనే కాదు, పొరుగు రాష్ట్రం ఛత్తీస్గఢ్ నుండి కూడా పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి చికిత్స పొందు తున్నందున వైద్యసేవలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చర్చించే దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యాశాఖ పై ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి కృషిని కొనియాడారు. నరేంద్ర నగర్ స్కూల్లోని రూఫ్ గార్డెన్ ని ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మహిళలు, రైతులు, ఆరోగ్యం, విద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో అక్షయ పాత్ర సేవలు విద్యార్థులకు ఆరోగ్యవతమైన బోజనాన్ని అందిస్తున్నదని, ఆ సేవలు వరంగల్ అర్బన్ మునిసిపాయిటీ లోనే కాకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14, 43 డివిజన్లలో అక్షయపాత్ర సేవలను విస్తరించాలని కోరారు.పిల్లలు చదువుతో పాటు స్పోర్ట్ లో పట్టు ఉండాలని , అందుకు గాను జిల్లాలో స్పోర్ట్ స్పాషల్ అధికారిని నియమించి మండలాల వారిగా మోనిటరింగ్ ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు ప్రతి మండలంలో క్రీడా సామగ్రి పంపిణీ మరియు పర్యవేక్షణ కోసం స్పోర్ట్స్ ఆఫీసర్లను నియమించడం తప్పనిసరి అని వారు పేర్కొన్నారు. పాఠశాల లో మౌలిక సదుపాయాల సమస్యలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని,దానికి తగినట్లు గా ప్రభుత్వ పాటశాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు హాస్టల్ విధ్యార్థులకు కిశోర రక్ష హెల్త్ కార్డు జారీలో మంచి ప్రయోజనాలు చేకూరుస్తుందని జిల్లా కలెక్టర్ ని అభినందించారు. ఈ కిశోర రక్షా హెల్త్ కార్డులు మిగతా స్కూల్స్ కి జారీ చేయాలని వారు పేర్కొన్నారు. కంప్యూటర్ ల్యాబ్స్ తో పాటు సిఎస్ఆర్ నిధులను కూడా సరిగా ఉపయోగించుకోవాలని సూచించారు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. బస్తి దవాఖాన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని అధికారులను సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార కమిషనర్ ను కలిసిన

మర్యాదపూర్వకంగా బల్దియా కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి శుక్రవారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్న సమాచార హక్కు చట్టం అమలు పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో పాల్గొనడానికి విచ్చేసిన నేపధ్యం లో ఆయనను మర్యాద పూర్వకం గా కలిసి మొక్కను అందజేసిన కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.



# నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు కు డిపిఆర్ రూపకల్పన

**నగర మేయర్ గుండు సుధారాణి.కమిషనర్ తో కలిసి టిజీ - సియుఆర్టిఐ సమావేశం లో పాల్గొన్న మేయర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జీ డి ఏర్పాటు కు డి పి ఆర్ రూపకల్పన చేస్తున్నట్టు నగర మేయర్ గుండు సుధా రాణి తెలిపారు.తెలంగాణ క్లైమేట్ రెసిడెంట్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ ఇనిషియేటివ్ (టిజీ - సియుఆర్టిఐ) ఆధ్వర్యంలో "ప్రాథమిక అంచనా మిషన్"కు చెందిన అర్బన్ డెవలప్మెంట్ సౌత్ ఏసియా హెడ్ ఆఫీస్ కు చెందిన కార్లా బెర్క్, అర్బన్ మొబిలిటీ హెడ్ న్యూ డిల్లీ కి చెందిన ఆళ్వారో చెర్రీల్, అర్బన్ డెవలప్మెంట్ సౌత్ ఏసియా పోర్ట్ పోలియో లూకాస్ మయి,సీనియర్ అర్బన్ సెక్టార్ స్పెషలిస్ట్ న్యూ డిల్లీ కి చెందిన కిరణ్ అవధానుల బృందం నగరం లో పర్యటించిన నేపథ్యం లో బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని నగరం లో చేపట్టబడి కొనసాగుతున్న పలు అభివృధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భం గా నగరం లో చేపట్టిన సీవరేజ్ ప్రాజెక్టులు నీటి సరఫరా,ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్ డబ్ల్యు ఏం)తదితర అంశాల పై కమిషనర్ మేయర్ లు దృశ్య మాధ్యమం ద్వారా ప్రతినిధులకు వివరించారు. సమావేశం లో భాగం గా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణలోని రెండవ అతిపెద్ద ,అతి ముఖ్యమైన నగరాల్లో ఒకటైన వరంగల్ అభివృద్ధి పట్ల చిత్త శుద్ధితో ఉన్నారని,"వరంగల్‌ను ఒక మోడల్ నగరం గా తీర్చిదిద్దాలనే దార్శనికత గల ముఖ్యమంత్రి ఇటీవల "ముంథా తుఫాను గ్రేటర్ వరంగల్‌ను తీవ్రంగా ప్రభావితం చేసి, వరదల వల్ల పౌరులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి వెంటనే స్పందించి వరద ముంపు ప్రాంతాలలో క్షేత్ర స్థాయి లో పర్యటించి ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకొని తక్షణ సహాయం కోసం రూ.12 కోట్లు విడుదల చేశారని అంతే కాకుండా ముంపు కు శాశ్వత పరిష్కారం కనుక్కోవడానికి వీలుగా డి పి ఆర్ తయారు చేయాలని ఆదేశించడం జరిగిందని ఇందులో భాగం



గా రూ.1200 కోట్ల తో తయారుచేసి అందించారని భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే భూగర్భ డ్రైనేజీ (యుజీడి) ప్రాజెక్టును వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తన పర్యటన సందర్భంగా నొక్కి చెప్పారని, నగరం లో ప్రస్తుతం 66 డివిజన్ లతో పాటు 44 విలీన గ్రామాలు నగర పరిధి లో ఉన్నాయని వరద ముంపు ఎదుర్కోవడానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అత్యంత అవసరం అని,బల్దియా పరిధి లో నీటి సరఫరా కోసం రూ.544 కోట్లు కేటాయించడం జరిగిందని సాస్కి కార్యక్రమం లో భాగం గా పురాతన బావులను 15 స్టెప్ వెల్స్ ను పునరుద్ధరించామని మేయర్ తెలిపారు.నగరం లో చేపట్టబడి అమలు చేస్తున్న కార్యక్రమాలు ముందస్తు ప్రణాళికలు బాగున్నాయని మేయర్ కమిషనర్ ను ప్రతినిధులు ప్రశంసించారు.సమావేశ అనంతరం సౌత్ ఏసియా,న్యూ ఢిల్లీకి చెందిన ప్రతినిధులను మేయర్ కమిషనర్ లు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమం లో జాయింట్ డైరెక్టర్ సాయినాథ్ అదనపు డైరెక్టర్ ఫణి ఎస్ ఈ సత్యనారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ బల్దియా ఈ ఈ మాధవి లత ఇరిగేషన్ డిఈఈ హర్షవర్ధన్ బల్దియా కు చెందిన పలువురు డిఈ లు ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల సమస్యలపై తెలంగాణ గౌడ సంఘం మెమోరాండం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పల్లె లక్ష్మణ్ గౌడ్ నాయకత్వంలోని తెలంగాణ గౌడ సంఘం వరంగల్ జిల్లా ప్రతినిధి బృందం శుక్రవారం జిల్లా ఆప్కారి %ఽ% ప్రొహిబిషన్ శాఖ జిల్లా సూపరింటెండెంట్, అలాగే జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని కలిసి గీతా కార్మికుల సమస్యలను వివరించి మెమోరాండం సమర్పించడం జరిగింది . ఈ సందర్భంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకో వాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా వరంగల్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నటువంటి గీతా కార్మికులకు రావలసిన ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని తక్షణం చెల్లించాలని, తాటి ఈత చెట్లు ఎక్కే ప్రతి గీతా కార్మికుడికి సభ్యత్వాలు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీలో గీతా కార్మికుల భద్రత కోసం అవసరమైన సేఫ్టీ మోకులు అందించాలని వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అదేవిధంగా తాటి చెట్లు, ఈత చెట్లను అక్రమంగా నరికే వారిపై కఠిన చర్యలు తీసుకొని, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని కోరారు. గౌడ సొసైటీలకు ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనివ్వాలని కూడా మెమోరాండంలో పేర్కొన్నారు. తాడిచెట్టు పై నుండి పడి చనిపోయిన, వికలాంగుడైన వారికి బీసీ వెల్ఫేర్ నుండి ఇచ్చే తాత్కాలిక భృతి 25 వేల రూపాయలు మరియు 15 వేల రూపాయలను పెండింగ్ లో ఉన్నటువంటి వాటిని వెంటనే ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, ఉమ్మడి జిల్లా యువజన గౌడ సంఘం అధ్యక్షులు గొడిశాల సూరజ్ గౌడ్, మూకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు అనంతుల రమేష్ గౌడ్, రాయపర్తి మండల మాజీ జెడ్పిటిసి, సంఘం మండల అధ్యక్షుడు, రంగు కుమార్ గౌడ్,జిల్లా కార్యదర్శి పంతంగి నరసయ్య గౌడ్ , నర్సంపేట మండల అధ్యక్షులు వేముల రాజు గౌడ్ ,



వర్ధన్నపేట మండల అధ్యక్షులు పూజారి రఘు గౌడు,జిల్లా నాయకులు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,గడ్డమీది రమేష్ గౌడ్, నాళం సంపత్ గౌడ్, , పల్లె రాజు గౌడ్, పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్,పాలకుర్తి రాజేష్ గౌడ్, బొమ్మగాని శ్రీనాద్ గౌడ్, నెక్కొండ స్టేషన్ మండల అధ్యక్షులు అంబాలా రాంగోపాల్ గౌడ్ వెంకటేశ్వర్లు గౌడ్, శీలం కర్ణాకర్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, చిర్రా వెంకటస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు. నీలగిరి వార్త పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జాతీయ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో రోడ్డుపై వెహికిల్స్ పై ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి పూట ప్రయాణించాలంటేనే చాలా భయమేస్తుందని ప్రజలు వాపోతున్నారు ,ఈ విషయాన్ని ఆర్ అండ్ బి అధికారులు కు చెప్పడంతో వెంటనే శుక్రవారం వైరా రింగ్ రోడ్ సెంటర్ నుంచి మధిర రోడ్డు , గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు ఆర్ అండ్ బి అధికారులు ,స్పందించి .మరమ్మత్తులు చేపట్టి గుంతలు ను పూడ్చినారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులివ్వాలి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూం లు ఇవ్వాలి..టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ. దయాసాగర్..రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువుపొడగించడంతో గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్త్‌కార్డులు ఉన్నాయని, వీటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇతర ఏ ఆసుపత్రులోనూ వీటితో చికిత్సను అందించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కంట్రీబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని సూచించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదని, కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు



ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించిందన్నారు. అందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కానీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ దీర్ఘకాలికంగా పనిచేస్తున్నదన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిందని, వేలాది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జిల్లా నాయకులు కొమ్ము రాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, సధిరం కుమార్, కుంటమల్ల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సర్కిల్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన

**ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ లోని ములుగు రోడ్ లో నూతనంగా నిర్మించే వరంగల్ సర్కిల్ కార్యాలయ నిర్మాణ పనులను శుక్రవారం ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పరిశీలించారు . అలాగే వరంగల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్ నిర్మాణ పనులను కూడా పరిశీలించి తగు సూచనలు అధికారులకు సూచించారు. ఈ సందర్భాంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే గణతంత్ర దినోత్సవానికి పూర్తి కావాలని ఆదేశించారు . పనుల పురోగతి పై చర్చిస్తూ చాలా అధునాతనంగా తీర్చిదిద్దాలని , పచ్చదనం , మొక్కలు ఉండేలా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు . వరంగల్ డిస్ట్రిక్ట్ స్టోర్స్ డిసెంబర్ 31 వరకు పూర్తి అయ్యేలా అన్ని సత్వర చర్యలు చేపడుతూ పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఎస్ఈ కాసిడి గౌతమ్ రెడ్డి , డిఈ ఆనందం , అనిల్ కుమార్ , ఈ ఈ సివిల్ వెంకటేశ్వర్లు , వెంకట్రామ్ ఏ.డీఈ సివిల్ ప్రణయ్ , ఏ.ఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో తీర్చబందుతున్న బాధితురాలను

**పరామర్శించిన గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో భాగంగా దేశాయిపేటకు చెందిన మార్గం కమలమ్మ అనారోగ్యంతో సంరక్ష హాస్పిటల్ చేరిన విషయం తెలుసుకొని కమలమ్మను పరామర్శించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి వెల్ది ప్రభాకర్ చిన్న సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవం

**దేశాయిపేట ముదిరాజ్ సంఘంలో జెండా ఆవిష్కరణ.**

**మత్స్య కార్మికుల దినోత్సవ వేడుకల్లో ముదిరాజ్ సంఘం ఐక్యతకు పిలుపు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ ముదిరాజ్ సంఘం దేశాయిపేట భవనంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నగర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్య స్వామి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సమాజ అభివృద్ధికి అందరూ ఏకమవ్వాలని, విద్య, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, ముదిరాజ్ యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు విప్ప సుధాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు సంగినేని రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆర్గనైజర్ విప్ప సుధాకర్, సారయ్య, రాజన్ బాబు, బయ్య రాజు, ముత్యాల బాబు, సృజన్, అనిల్, లక్కరాజు, రాకేష్, సతీష్, బిక్షపతి, రవి, కిషన్, వెంకటేష్, కుమారస్వామి, సుధాకర్, విప్ప రాజు, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో గుంతలు-పూడ్చివేత

నీలగిరి వార్త వైరా:/

వైరా పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జాతీయ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు పడటంతో రోడ్డుపై వెహికిల్స్ పై ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ప్రయాణించాలంటేనే చాలా భయమేస్తుందని ప్రజలు వాపోతున్నారు ,ఈ విషయాన్ని ఆర్ అండ్ బి అధికారులు కు చెప్పడంతో వెంటనే శుక్రవారం వైరా రింగ్ రోడ్ సెంటర్ నుంచి మధిర రోడ్డు , గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు ఆర్ అండ్ బి అధికారులు ,స్పందించి .మరమ్మత్తులు చేపట్టి గుంతలు ను పూడ్చినారు.



# ఫిట్నెస్ లేని స్కూల్ వ్యాన్లను టాటా మ్యాజిక్ లను సీజ్ చేయాలి

**వామపక్ష విద్యార్థి సంఘాలు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రైవేట్ పాఠశాలలో నడుపుతున్న ఫిట్నెస్ లేని స్కూల్ వ్యాన్లను టాటా మ్యాజిక్ లను తక్షణమే సీజ్ చేయాలని శుక్రవారం రోజున ఇన్చార్జి ఆర్టీవో శోభన్ బాబుకి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది అనంతరం వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, పిడిఎస్యు అర్జున్, ఏఐఎస్బి సూర్య జిల్లా కమిటీ సభ్యులు, ఏఐఎఫ్డిఎస్ మీరు మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లోని స్కూల్ బస్సులకు ఎలాంటి ఫిట్నెస్ లేకుండా నడిపిస్తూ ఇతరత్రా వాహనాల నడుపుతూ సీట్ కెపాసిటీలకు మించి విద్యార్థులను ఎక్కిస్తూ ఇష్టానుసారంగా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు స్కూల్ బస్సులు వాహనాలను నడుపుతున్నారు అదేవిధంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా చొరవ చూపి వారే వాహనాలను కూడా నడుపుతూ నిబంధన తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు తక్షణమే అలాంటి స్కూల్ బస్సులను వాహనాలను గుర్తించి తక్షణమే సీజ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఆర్టీవో గారిని కోరారు ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు రాజకుమార్ ప్రశాంత్ రాజశేఖర్ కార్తీక్ రామ్ ప్రసాద్ బాలాజి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## గంగా గార్డెన్ లో ఘనంగా ప్రపంచ మత్స్యదినోత్సవం

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

వరంగల్ నగరంలోని ములుగు రోడ్ లో గల గంగా గార్డెన్ లో ప్రపంచ మత్స్య దినోత్సవం జిల్లా అధ్యక్షులు పాక ఓంప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా పాక ఓంప్రకాష్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను గంగపుత్రులకు అందేలా తన వంతు కృషి చెస్తానని తెలిపారు.మత్స్య రంగం అభివృద్ధి కి ప్రభుత్వం నిధులు పెద్ద ఎత్తున కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమం లో సంఘము నాయకులు ప్రొఫెసర్ సుధాకర్, కొదిరిపాక వేదప్రకాష్,పద్మ మహిపాల్,పిండి కుమారస్వామి,నాగుల సదానందం,తులసి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాసు

జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన.మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ జన్మదిన0 పురస్కరించుకొని వారిని శాలువాతో సత్కరించి వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కోశాధికారి గందె శ్రీనివాస్ అధ్యక్షులు యాద గణేష్ కారు ఉపేందర్ ఏదునూరి వెంకట్ రాజు మాజీ ఆర్టిఏ మెంబర్ గోరంట్ల మనోహర్ 24 డివిజన్ ముఖ్య నాయకులు సోను పాల్గొన్నారు.



## శెభాష్ తమ్ముడూ-నవీన్ యాదవ్

నూతన ఎంఎల్ఏగా ఎన్నికైన నవీన్ యాదవ్ కు మంత్రి శుభాకాంక్షలు తెలిపిన.రాష్ట్ర మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వంగా కలసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఇటీవల ఘన మెజారిటీతో ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో షేక్ పేట్, వెంకటగిరి ప్రాంతాల్లో తన కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించి తనకి మంచి మెజారిటీ తీసుకువచ్చినందుకు మంత్రి సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అయితే, నవీన్ యాదవ్ ను ఘనంగా సత్కరించిన మంత్రి సురేఖ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఒక బీసీ బిడ్డగా నవీన్ యాదవ్ గెలుపుతో తాను ఎంతగానో సంతోషపడినట్టు సురేఖ ఆయనకు తెలిపారు. తనలాగే చిన్న వయస్సులోనే నవీన్ యాదవ్ ఎమ్మెల్యే అయ్యారని మంచి భవిష్యత్ ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. అందుచేత, నవీన్ యాదవ్ ను గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆయనకు సూచన చేశారు. అయితే, మంత్రి సురేఖ మంచి మాటలు, తనలో మరింత స్ఫూర్తి నింపాయని నవీన్ యాదవ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.



## అయ్యప్ప సేవా సంఘం మరియు అయ్యప్ప సేవా సమితి వారి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులకు నిత్య అన్నదానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప భక్తులకు నేటి నుండి నిత్య అన్నదానం..తేదీ:-21-11-2025 శుక్రవారం రోజు నుండి తేదీ :-14-01-2026 వరకు అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి వారి మండల పూజా మహోత్సవములు మొదటి రోజు స్వామివారి కార్యక్రమం మరియు 36వ మండల పూజ మహోత్సవం, మహా చండీయాగం, నిత్య అన్నదానం కార్యక్రమం అయ్యప్ప స్వాములకు జరుపబడును. ఈ కార్యక్రమము స్వామి అయ్యప్ప సేవా సంఘం మరియు అయ్యప్ప సేవా సమితి వారు నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమంలో కైలా శ్రీనివాసరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు నస్కంటి శ్రీనివాస్, కార్యదర్శి గోనే శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పట్నంరమేష్, అన్న ప్రసాద సమితి అధ్యక్షులు విశ్వనాథుల రాజేందర్, కూర శ్రీనివాస్, పబ్బ వేణు, పంపరి లక్ష్మణ్, మోర్తూరు శ్రీనివాస్, మొగిలిపల్లి భూమేష్, నీలరాజు, యాద అంజయ్య, నర్సింలు ,నక్క శ్రీనివాస్, వెంకటేష్ ,శ్రీనివాస్ అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల సమాచార అధికారులతో సమీక్ష.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబు దారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సమాచార హక్కు చట్టం, అప్పీళ్ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులతో సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర సమాచార కమిషనర్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు తమ తమ శాఖల పరిధిలో సమాచార హక్కు చట్టం కింద దాఖలైన వాటి సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తులు, ఇంకా పరిష్కరించాల్సిన వాటి గురించి రాష్ట్ర సమాచార కమిషనర్ కు వివరించారు. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలను ప్రభుత్వ కార్యాలయాల పౌర సమాచార అధికారులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ సమాచార కమిషన్ ప్రజలలో ఒక భాగమని పేర్కొన్నారు. ప్రజలు తమకు సమాచారం కావాలని ప్రభుత్వ కార్యాలయాల్లో పౌర సమాచార అధికారులు దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. స్వీకరిoచిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. చట్టం ప్రకారం సమాచారం కోరిన దరఖాస్తుదారుకు నిర్ణీత గడువులోగా సమాచారాన్ని అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డి ఆర్ ఓ గణేష్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో జవాబుదారితనం, పారదర్శకతను అమలు చేసే పవిత్ర బాధ్యత సమాచార హక్కు చట్టానికి ఉందని రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు కావడం ద్వారానే ప్రభుత్వ పథకాలు ప్రజలకు సద్వినియోగం అవుతాయని అన్నారు. ఈ క్రమంలో సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తుల ప్రకారం రాష్ట్రంలోని జిల్లాలను వర్గీకరించి సమాచార హక్కు చట్టం దరఖాస్తుల పరిష్కారానికి సమీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మే 2024 నుండి ఇప్పటివరకు సుమారుగా 5 వేల దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. సమాచారం ఆలస్యం చేయడం అంటే న్యాయం జరగకపోవడమేనని అన్నారు. సమాచార కమిషనర్ల బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్రంలోని 17 జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించినట్లు చెప్పారు. 13 ప్రభుత్వ శాఖలకు సంబంధించి దరఖాస్తులను పూర్తిగా పరిష్కరించామన్నారు. హనుమకొండ జిల్లాలో 340 సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, 46 దరఖాస్తులను ఇప్పటికిప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మిగతా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు . రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే మార్చి నాటికి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరిస్తా మన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు సమాచార కమిషన్ 17 జిల్లాల్లో పర్యటించిందని, ఆ జిల్లాలలో సమాచార దరఖాస్తులను పూర్తి స్థాయిలో పరిష్కరించామని అన్నారు. మిగతా జిల్లాల్లోనూ సాధ్యమైనంత తొందరగా దరఖాస్తులను పరిష్కరించనున్నట్లు చెప్పారు.అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై ఆర్టీఐ కమిషనర్ విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి పరిష్కారానికి తగిన ఆదేశాలు జారీ చేశారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి పాల్గొనగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ రాథోడ్ రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.




## విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ మెడికవర్ హాస్పటల్ సహకారంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నిరంతరం విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజిస్ట్ ఆర్థోపెడిక్,గైనకాలజిస్ట్,నెఫ్రాలజిస్ట్,ఫిజిషియన్,న్యూరాలజిస్ట్ గాస్ట్రోఎంటరాలజిస్ట్ విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే ఈ శిబిరానికి తరలి వచ్చిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేపట్టడంతో పాటు వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి టెస్ట్ (బోన్ మినరల్ డెన్సిటీ),లిపిడ్ (ప్రొఫై ల్), (ఎలక్ట్రోకార్డియోగ్రామ్), 2 ఈకో, టెస్ట్ (లివర్ ఫంక్షన్ టెస్ట్), (రాండమ్ బ్లడ్ షుగర్), (కంప్లీట్ బ్లడ్ పిక్చర్)లాంటి వైద్య నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని, ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలని. రెండు రోజుల పాటు నిర్వహించబడే ఈ శిబిరాన్ని పోలీసులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మెడికవర్ యాజమాన్యం తో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్బంగా హన్మకొండ సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ నుండి సుమారు 5 లక్షల విలువైన మందులను అందచేశారు...ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాల స్వామితో పాటు వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య,ఆర్. ఐ లు, ,మెడికవర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల పట్టణం, పరకాల నడికూడా మండలాలకు చెందిన 55 మంది లబ్ధిదారులకు 55 లక్షల 64వేల 80రూ విలువగల కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ చెక్కులు 27 మంది లబ్ధిదారులకు 6 లక్షల 78500రూ విలువగల ముఖ్య ౦ంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మిషాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వా నిర్లక్ష్యం వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు,ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.



## బీసీ రిజర్వేషన్లు 42 శాతం కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే సమరమే

బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బీసీ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా సర్పంచ్ ఎన్నికలకు పోతే సమరమే అని బిసి జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని మరి ఇప్పుడు మాట మార్చి ఎన్నికలు నిర్వహించాలని ప్రకటించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బీసీ జెఏసి పిలుపుమేరకు అష్టంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉధృతం అవుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించి బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా 42 శాతం కేటాయించి సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిండం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పార్టీ గుర్తులు కూడా లేని సర్పంచ్ ఎన్నికలలో పార్టీ పరంగా 42 శాతం కేటాయిస్తమని ప్రభుత్వం ప్రకటించడాన్నీ బీసీ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం బీసీలను మోసం చేస్తున్నట్లుగా భావిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పోరాడకుండా వెనుకడుగు వేసిందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ ల రిజర్వేషన్ల అమలు కోసం సిఎం నేతృత్వంలో అఖిల పక్షంతో ఢిల్లీకి వెళ్లాలని డిసెంబర్ ఒకటి నుండి జరిగే పార్లమెంటు సమావేశాలను వేదికగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్రం పై పోరాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి ఆమోదించాలన్నారు. బీసీలకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు(కాంగ్రెస్, బిజెపి) ల మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి సూచన మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాలలో శాంతియుతంగా ధర్నాలు, రాస్తా రోకో లతో పాటు తదితర నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేలా ఉద్యమించాలని సమస్త బిసి సమాజానికి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ ఉద్యమ సమరానికి పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శి నీల సుధాకర్ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, బీసీ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

మహాత్మానగర్లో శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీ దేవి, నవగ్రహ దేవత విగ్రహాల ఊరే గింపు..ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం విచ్చేసిన శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ....తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శుక్రవారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా శాస్త్రోక్తకంగా పూజలు నిర్వహించి , ఆయా విగ్రహాలతో మహాత్మా నగర్ గ్రామంలో భారీ ఊరేగింపు చేపట్టారు. అయ్యప్ప నామ స్మరణతో , అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనుల సందడి మధ్య దేవత విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం 8:30 గంటల నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి, పుణ్యాహవాచనము, ఆచార్యాది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృ క, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హోమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ట ప్రధాన దేవతా హోమములు, సాయంత్రం 4:30 గంటల నుండి గణపతి, నవగ్రహ, ప్రధాన దేవత మూర్తుల, మూల మంత్ర వాహన ములు, పంచగ వ్యాధి వాసపూర్వక జలాధివాసము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ భారతీయ స్వామి ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం శుక్రవారం మధ్యాహ్నం మహాత్మ నగర్ విచ్చేశారు. శుక్రవారం రోజున ప్రారంభమైన వైధిక కార్యక్రమాలు వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామి , ఆలయ కమిటీ నిర్వాహకులు , అయ్యప్ప భక్తులు , మహాత్మ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల కోసం తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, ప్రజలకు అన్న ప్రసాద వితరణ , అల్పాహారం ఏర్పాటు చేశారు.



# రుద్రవరంలో ఘనంగా ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవ వేడుకలు

**ప్రతి ఏటా మధ్య మానేరు జలాశయంలో కోటి చేప పిల్లలు విడుదల చేయాలిని విజ్ఞప్తి**

**జులై, ఆగస్టు నెలలో కార్మికులకు ప్రభుత్వం జీవన భృతి కల్పించాలి**

**వలలు, తెప్పెలు, ద్విచక్ర వాహనాలను ఉచితంగా పంపిణీ చేయాలి**

**ఈసారి సంక్రాంతి తెప్పల పోటీలను ప్రభుత్వం అధికారికంగా జరిపాలని విన్నపం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రపంచ మత్స్యకార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై, పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ, ముదిరాజ్ సమాజ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అందరూ ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. మధ్యమనేరు జలాశయం పరిధిలోని మత్స్యకార్మికుల కుటుంబాల ఉపాధిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే ఏటా కోటి చేప పిల్లలను విడుదల చేయాలని సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకార్మికులకు ఏడాదిలో జూలై, ఆగస్టు నెలల్లో ఉపాధి లేక ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని, ఈ కష్టకాలంలో వారికి అండగా ఉండేందుకు ప్రభుత్వం జీవన భృతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మత్స్యకార్మికులకు అవసరమైన వలలు తెప్పెలను ఉచితంగా పంపిణీ చేయాలని అంతేకాకుండా చేపలను విక్రయించేందుకు రవాణా సౌకర్యం మెరుగుపడటానికి ద్విచక్ర వాహనాలను పంపిణీ చేయాలని వారు సూచించారు ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రుద్రవరంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే చారిత్రక తెప్పల పోటీలను ఈసారి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి మత్స్యకార్మికుల సంప్రదాయ క్రీడను ప్రోత్సహించాలని ముదిరాజ్ సంఘం నాయకులు మరియు మత్స్యకార్మికులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రుద్రవరం మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు తునికి శంకర్ ఉపాధ్యక్షులు తునికి ప్రవీణ్ జిల్లా కోర్ కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ తునికి మల్లయ్య, మండల అధ్యక్షులు తునికి నరసయ్య జిల్లా కార్యదర్శి తునికి నరేష్ సభ్యులు సాయిరాం అజయ్ రాము రాజు శంకర్ కనుక రాజు జనార్ధన్ శ్రీకాంత్ రాజనర్సు గణేష్ సురేష్ కనకయ్య, నరసయ్య తునికి స్వామి సత్యం మహేష్ పరశురాం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 27న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

**రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం కన్వీనర్ యెల్ల పోశెట్టి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ఈనెల 27 తేదీన గురువారం రోజున జరుగు అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం నకు 33 జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు కో-ఆర్డినేటర్లు అన్ని మండలాల అధ్యక్షులు, మహిళా కళాకారిణిల విభాగం అధ్యక్షురాలు, కన్వీనర్లు, కో-ఆర్డినేటర్లు కవులు, రచయితలు, సాహితీవేత్తలు కళాకారులు ఉద్యమకారులు పాల్గొని ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ప్రతి ఒక్కరూ పూర్తి బాధ్యతతో అందరూ పాల్గొనుటకు కృషి చేయవలసిందిగా తెలియజేస్తున్నాము తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం లక్ష్యం కోసం పని చేస్తూనే ఉంటుంది ఎన్ని అవమానాలు కుట్రలు జరుగుతున్న తప్పుడు ప్రచారాలు చేస్తున్న అనుకున్న లక్ష్యం చేరేవరకు వెనుకడుగు వేసేది లేదు అని గుర్తు చేస్తున్నారు ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు,రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు బొజ్జ కనకయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్, కళా సంస్థల న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి, మనువాడ లక్ష్మీనారాయణ సీనియర్ కళాకారులు ప్రవీణ్ కుమార్ శ్రీకాంత్ కనపర్తి హనుమాన్లు నారాయణ శంకరయ్య లక్ష్మీరాజ ఏ చందు డి లక్ష్మీరాజ.రాజేశం గౌడ్ రవి గౌడ్ వినీత్ వెంకట నర్సు సత్తయ్య లచ్చయ్య రమేష్ రవిరాజా తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతి ప్రజ్వలన చేసిన ఎన్.రాధాకృష్ణ శ్రీ వాణి దంపతులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని సింగరేణి ఇల్లందు అతిధి గృహం వేదికగా సో క్లస్ట్ క్రీడలను ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, ఏరియా సేవ సమితి అధ్యక్షురాలు శ్రీ వాణి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ క్రీడలో అన్ని ఏరియాల అధికారులు వారి కుటుంబాలు ఒకే వేదిక పై భాగస్వామ్యం కావడం మందమర్రి ఏరియాలో చాల రోజుల తర్వాత విశేషంగా మారింది. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుండి విచ్చేసిన అధికారులు వారి కుటుంబాలకు మందమర్రి ఏరియా తరపున స్వాగతం తెలిపారు. ఈ సోక్లస్ట్ ఆటలు శుక్రవారం, శనివారం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు మూడోవ రోజు ఆదివారం బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని అన్నారు. ఈ బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు అని అన్నారు. సోక్లస్ట్ ఆటలకు సింగరేణి అధికారులకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం అలాగే సంస్థ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్రీడలో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆటలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కే.రఘు కుమార్ బి.పి.ఏ రీజినల్ రక్షణ జి.ఎం, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బెల్లంపల్లి జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డి, ఎస్.ఓ.టు జి.ఎం జి.లలితేంద్ర ప్రసాద్, సీ.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షుడు రమేష్, అబ్దుల్ ఖాదీర్ ఏజెంట్ ఎస్.కె, డీ.జీ.ఎం పర్సనల్ అశోక్ పాల్గొన్నారు.



# తెలంగాణలో 32 మంది ఐపీఎస్‌ల భారీ బదిలీ

**వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి**

**శేషాద్రిని రెడ్డిని జగిత్యాల జిల్లాకు బదిలీ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో పాలన సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం 32 మంది ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారులను బదిలీ చేస్తూ సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా, వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి నియమితులయ్యారు. ఆయన వెంటనే బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం వేములవాడ అడిషనల్ ఎస్పీ గా ఉన్న శేషాద్రిని రెడ్డిని జగిత్యాల జిల్లాకు బదిలీ చేశారు. ఈ బదిలీల పరంపరలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల ఎస్పీలతో పాటు, కీలక విభాగాల అధికారులు, డీజీ స్థాయి అధికారులకు సైతం స్థానచలనం కల్పించినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఈ భారీ బదిలీలు చేపట్టినట్లు సమాచారం.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ట్రాక్టర్ అసోసియేషన్

**ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో**

**బిజెపి పార్టీకి భారీ షాక్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సరిపెల్లి కార్తీక్ లిక్కిడి జితేందర్ ఆధ్వర్యంలో వారి మిత్రబృందం 50 మంది రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ చెందిన బిజెపి నాయకులు వేములవాడ ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సరిపెల్లి కార్తీక్ మరియు లిక్కిడి జితేందర్ ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం 50 మంది ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఇచట కాంగ్రెస్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ (యన్ హెచ్ఆర్సి) రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కమిటీ నియామక సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా జాతీయ మానవ హక్కుల కమిటీ యన్ హెచ్ఆర్సి నూతన కమిటీ కార్యవర్గ సర్వసభ్య సమావేశం నవంబర్ 23 ఆదివారం ఉదయం 11-00 గంటలకు సిరిసిల్ల లోని పాత బస్టాండ్ దగ్గర ఆర్య వైశ్య భవనం లో నిర్వహిస్తున్నట్లు జిల్లా యన్ హెచ్ ఆర్ సి సభ్యులు తీగల మల్లికార్జున్, యెల్లె బాలకృష్ణ, మేరుగు నాగభూషణం, బియ్యంకార్ శ్రీనివాస్ శుక్రవారం రోజు మీడియా కు తెలిపారు. ఈ సమావేశం నకు ముఖ్య అతిథులు గా జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరువుతున్నారని వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ నియామకం జరుగుతుందని, ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ ప్రజ సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా బలమైన లీగల్ ప్రోషిజర్ తో ప్రోటోకాల్ సిస్టం తో ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ లో రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ప్రతి గ్రామం నుండి మేధావులు విద్యావంతులు సామాజిక కార్యకర్తలు నాన్ పోలిటికల్ అర్గనైజేషన్, మహిళ సోదరిమనులు మీడియా మిత్రులు హాజరు కావాలని వారు పిలుపు నిచ్చారు బోజన విరామ అనంతరం సమావేశం లో జిల్లా కమిటీ మరియు పట్టణ కమిటీ నూతన కార్యవర్గ కమిటీ నియామకం చేస్తారని జిల్లా యన్ హెచ్ ఆర్సి సభ్యులు మీడియా కు తెలిపారు.

# సంకేపల్లి 45 ఇండ్ల నష్టరిహారం చెల్లించాలి మిడ్ మానేరు నీటిని కిందికి వదలాలి

**ఎమ్మెల్యే కు వినతి సమర్పించిన సంకేపల్లి గ్రామస్థులు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని సంకేపల్లి లో 45 ఇండ్ల నష్టరిహారం చెల్లించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సంకేపల్లి గ్రామస్థులు శుక్రవారం రుద్రవరం లో జరిగిన ఓ కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిడ్ మానేరు జలాశయం బ్యాక్ వాటర్ పట్టా భూముల్లోకి రావడంతో చేతికి వచ్చిన పంట నష్టపోయామని వాపోయారు మరింత నష్టం జరగకముందే నీటిని కిందికి వదలాలని వినతి పత్రం లో పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శ్రీనివాస్ బాలయ్య యాదవ్, సురేష్, బాబు రాజు నాగరాజు శ్రీనివాస్ దుర్గయ్య నాంపల్లి నాగరాజు పెరుగు ఎల్లయ్య మరవేణి మహేష్, జింక అశోక్, తదితరులు ఉన్నారు.



# నూకలమర్రి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలో జడ్పిహెచ్ఎస్ నూకలమర్రి పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పి లక్ష్మీ రాజం మరియు డిస్టిక్ ఉమెన్ హబ్ ఎంపవర్మెంట్ అధికారి రోజా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు బాలల హక్కుల గురించి బాల్య వివాహాల గురించి పిల్లల వివరించడం జరిగింది. డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు చాలామంది మత్తుపదార్థాలకు బానిసై కుటుంబాలకు దూరమవుతున్నారు మరియు బాల్య వివాహాలు చేసుకోవడం మూలంగా పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రోజా గారు మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు అమ్మాయిలు, 21 సంవత్సరాలు లోపు అబ్బాయిలు పెళ్లి చేసుకోకూడదని మరియు అమ్మాయిలను ఇబ్బంది గురి చేస్తే అమ్మాయిలు 1098 ,181 లకు ఫోన్ చేస్తే మేము యాక్షన్ తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం మాట్లాడుతూ పిల్లలందరూ డ్రగ్స్ కు మరియు చెడు వ్యసనాలకు దూరం ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ అశోక్, అఫ్జల్ బిర్యాని రజిని గణేష్ వెంకటేష్ మొదలగువారు పాల్గొన్నారు.

# సంస్కృత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమేష్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిబడిన సంస్కృత పాఠశాలను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతులు, భోజనం మరియు ఫలహారాల నాణ్యత, ఉపయోగిస్తున్న సామాగ్రి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన భోజనం మరియు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

**అల్పాహారం పై ఆది ఆగ్రహం**

విద్యార్థులకు తయారు చేసిన కిచిడీని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారుఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమేష్ ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్ మైపాల్ రెడ్డి ఏఈఓ జయకుమారి పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ ప్రిన్సిపల్ ఆవుల మల్లారెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాశీ విశ్వనాథ లింగం ప్రతిష్టాపన

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**

కామారెడ్డి జిల్లా ఇస్రాజీవాని గ్రామంలో పురాతనమైన శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ కాశీ విశ్వనాథ శివలింగంలో ప్రతిష్టాపన చేయడం జరిగింది. బ్రహ్మర్షి గంగవరపు ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గ్రామస్తుల సహకారంతో మరి గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు ముఖ్య అతిథిగా జగదీష్ గుప్తా దంపతులు మరియు పందరి దేవేంద్ర చారి దంపతులు పూజా కార్యక్రమంలపాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# పంచాయతీ ఎన్నికలు పార్టీ పర రిజర్వేషన్లతో జరుపుటకు ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసన

**బీసీ నేతలు నల్ల రిబ్బన్లను ధరించి అంబేద్కర్ జ్యోతిభా పులేలకు వినతి పత్రాలు సమర్పించారు**

**ఎన్నికలు జరిపిస్తామంటే, ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేదిలేదు కుదరదంటే కుదరదు**

**పార్టీపర రిజర్వేషన్లతో ఎన్నికలను జరిపే నిర్ణయాన్ని విరమించుకోవాలి లేదంటే డిసెంబర్ 1 నుండి 9 వరకు జరుగు ప్రజాపాలన వేడుకలను అడ్డుకుంటాం**

**పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బీఫారాలు పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలను 42 శాతం బీసీలకు పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని కేబినెట్లో నిర్ణయం తీసుకొని,ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేయడాన్ని నిరసిస్తూ, వేములవాడ బీసీ సంఘం కార్యాలయం ముందున వివిధ బీసీ సంఘాల నేతలు నల్ల రిబ్బన్ ను ధరించి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిభా పులే చిత్ర పటాలకు వినతి పత్రాలను సమర్పించి, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పర రిజర్వేషన్లను ఉపసంహరించుకోవాలని, చట్టబద్ధంగా, రాజ్యాంగ బద్దంగా,శాస్త్రీయంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేస్తూ బీసీ నేతలు నినాదాలు ఇచ్చారు.పొలాస నరేందర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ కామారెడ్డి బహిరంగ సభలో స్థానిక ఎన్నికల్లో, విద్య,ఉపాధి,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని బీసీ డిక్లరేషన్ చేసి,అధికారంలోకి వచ్చాక కేంద్రం మేడలు వంచైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, రాజ్యాంగ బద్దంగా కల్పించి బీసీ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని,కోర్టులు అంగీకరించడం లేదని సిఎం తేతులెత్తేసి,పార్టీ గుర్తులు, బీఫారాలు లేని పంచాయతీ ఎన్నికలను 42 శాతం పార్టీ పరంగా రిజర్వేషనల్లు కల్పిఇస్తామని మొన్నటి కేబినెట్లో నిర్ణయం తీసుకొని ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేస్తుండడం విడ్డూరంగా ఉందని నరేందర్ అన్నారు.కామారెడ్డి బహిరంగ సభలో బీసీ దిక్లరేషన్ ప్రకారం చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, రాజ్యాంగ బద్దంగా బీసీలకు స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉపాధి,ఉ ద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరాలని, పార్టీ పర రిజర్వేషన్ల ఆలోచనను నిర్ణ యాన్ని వెంటనే విరమిం చుకోవాలని, బీసీలను నయవంచన చేయాలని చేస్తే, బీసీలు ఊరుకునేది లేదని, రిజర్వేషన్లను పోరాడి చట్టబద్ధంగా సాధిస్తామని మెమె ంతో నాకంత వాటా – కోటా సాధించి తీరుతామని, తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీ ఉద్యమాన్ని జయ శంకర్ సార్, బిందేశ్వరి ప్రసాద్ మండల్ కమీషన్ స్ఫూర్తితో ఉద్యమించి,ఉద్యమాన్ని ఉవ్వె త్తున ఎగసి పడేలా చేస్తామని నరేందర్ అన్నారు. అసెంబ్లీ సాక్షిగా అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకవెళ్తామన్న తమిళనాడు నాటి ముఖ్య మంత్రి జయలలిత తరహాలో చట్టబద్ధంగా రిజర్వేషన్లను సాధించాలని వెనుకడుగు వేయవద్దని,మడమ తింప వద్దని బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవే ర్చాలని, కోర్టులతో న్యాయపోరాటం కేంద్ర ంతో రాజకీయ పోరాటం చేసి రిజర్వే షన్లను చట్టబద్ధంగా సాధించాలని సిఎం కి నరేందర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది,తెలంగాణ ఉద్యమ నేత,బీసీ నేత నేరేళ్ళ తిర్మల్ గౌడ్,పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తుపుకారి సత్తయ్య,ప్రధాన కార్యదర్శి




ఇల్లందుల వెంకటేష్,జిల్లా బీసీ నేతలు కదారి రాములు చింతలకోటి రామస్వామి గౌడ్,మారం కుమార్ లింగంపల్లి దేవయ్య ఉయ్యాల భూమయ్య బుర్ర దశ గౌడ్, దురిశెట్టి చంద్రకాంత్, రాపెల్లి రమణ,నూగురి ప్రకాశం, ముద్రకోల గణేష్, కాత్రోజు ప్రభాకర్,గోగికారి శ్రీను, సంకుర్తి బూమయ్య, మొతుకు బాలయ్య,ఓ దేవయ్య, నాయిబ్రాహ్మన రాజు,బుర్ర లక్ష్మి రాజం గౌడ్, పెంట రాజు ,అన్నారపు నర్సయ్య, కోరేపు రాజు, మహబూబలీ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మరణించిన సీనియర్ కరాటే మాస్టర్ పాత్రికేయులు ఎం.ఏ మన్నన్ తల్లి మరియు నిన్నటి రోజున రోడ్డు ప్రమాదంలో మరణించిన "గోవిందు అభిరామ్ గౌడ్ " (25) శివసాయి నగర్ లో మరణించిన "నాగుల రాజమ్మ" కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గోగికార్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్, మాజీ ఉప సర్పంచ్ మంద మల్లేశం, నేరెళ్ళ శ్రీధర్ గౌడ్, కరుణ్, గుడిసె దేవరాజు, శీలం విజయ్ యాదవ్, వెంకట సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలో ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు శుక్రవారం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. యువజన సాంస్కృతిక పోటీలు, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు.యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని,యువత తలుచుకుంటే సాధించని ఏమీలేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు.యువత సామాజిక సేవను అలవర్చుకొని ముందుకు సాగాలని అన్నారు.సామాజిక సేవలో కృషి చేసిన యువజన స్వచ్ఛంద సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు.యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మెమొంటోను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ పొందిన విద్యార్థులకి సర్టిఫికెట్స్ అందజేశారు.జిల్లా నలుమూల నుంచి వచ్చిన కళాకారులు తమ కళలను ప్రదర్శించారు సైన్స్ మేళా ఆకట్టు కుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా యువజన, క్రీడ శాఖాధికారి వి.శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్,జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత రెండ్ల కళింగ శేఖర్, రాష్ట్ర



ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేనీ శ్రీనివాస్, జిల్లా యువజన అవార్డు గ్రహీత బంధారపు అజయ్ కుమార్, యోగా అసోసియేష్ అధ్యక్షులు సిద్ధారెడ్డి,బాల భవన్ సూపర్ డెంట్ మంజులవాని, గందె కల్పన, కర్రే పావని,యువజన ప్రతినిధులు తోర్తి శ్రీనివాస్, బోనాల సంపత్,రెండ్ల అంజి,గంగిపల్లి సతీష్, కిష్టయ్య, మల్లికా,సుజాత ,పలు యువజన మహిళా సంఘాల సభ్యులు, యువతి, యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులు ప్రదర్శి ంచిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువు రిని అలరించాయి.జిల్లా స్థాయి యువజనోత్సవాళ్ళో గెలుపొందిన వారి వివరాలు: జానపద నృత్యం గౌతమి గ్రూప్(లంబాడీ డాన్స్), జానపద గేయం:నక్క శివరాం గ్రూప్, కథ రచన:మౌనిక, పెయింటింగ్: పాయల్, ఉపన్యాసం:వైశాలి, కవిత్వం: నళిని, సైన్స్ మేలా:అక్షయ ,అమూల్య. ప్రతిభ కనబరిచిన ఈ కళాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**చందుర్తి మండలాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు చందుర్తి మండల కేంద్రంతోపాటు మల్యాల గ్రామంలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఇచట అధికారులు కాంగ్రెస్ నేతలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు అధిక సీట్లను కేటాయించాలి

**ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం.**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లిలో ముదిరాజుల జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ మాట్లాడుతూ, జనాభా ప్రాతిపాదికంగా అన్ని రాజకీయ పార్టీలు రాజకీయంగా ఆర్థికంగా ముదిరాజులు ఎదగాలని, స్థానిక సంస్థల ఎలక్షన్లలో పోటీకి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గజ్జెలు బిక్షపతి మాట్లాడుతూ, ముదిరాజులకు అన్ని గ్రామాలలో మత్స్యకార సహకార సంఘాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వాటిలో ముదిరాజులకు సభ్యత్వాలు కల్పించాలని కోరారు. ముదిరాజులను బిసి–డి నుంచి ఏకు వెంటనే మార్చి ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవడం అందులో ముదిరాజులకు ప్రత్యేక స్థానం ఉండడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్ మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా బీసీలకు మేమెంతో మాకు అంత అనే విధంగా రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. కార్యక్రమంలో జంగంపల్లి ముదిరాజ్ అధ్యక్షులు సిద్దయ్య, రమేష్ తోపాటు పెద్ద ఎత్తున ముదిరాజులు పాల్గొన్నారు.




# బి.ఆర్ ఎస్ నాయకుల పై రైతుల పేరిట కేసులు బనాయించడం సబబు కాదు

**తెలంగాణ రాష్ట్ర మాజీ జడ్పిటిసి ల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో మంత్రి సితక్క ను రైతులు యాసంగి సన్నం వడ్ల క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని రైతుల వడ్ల కొనుగోలు త్వరగతి చేయాలని వినతిపత్రం అందించాడనికి వెళ్లిన రైతులను దురుసుగా ప్రవర్తించి , పోలీసులతో కేసులు బనాయించడం , అన్నదాతలను, అబాసు పాలు చేస్తూ, భయభ్రాంతులకు గురి చేయడం సమంజసము కాదని తెలంగాణ రాష్ట్ర మాజీ జడ్పిటిసి ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి ఆరోపించారు. రైతుల పై కేసులను విరమించి , వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతుల పక్షాన పోరాటానికి బి.ఆర్.ఎస్ పార్టీ సిద్ధమని ఆయన పేర్కొన్నారు.

# సామూహిక వందేమాతర గీతాలాపన

**లింగంపేట బాయ్స్ హై స్కూల్ మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో వందేమాతరం రచించి 150వ సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వందేమాతరాన్ని సామూహికంగా ఆలపించడం జరిగింది.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

బిజెపి మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతూ వందేమాతరాన్ని 1875 నవంబర్ 7వ తేదీనా శ్రీ బంకింగ్ చంద్ర చటర్జీ రచించడం జరిగింది 2025 నవంబర్ 7 తేదీ నాటికి 150 సంవత్సరాలు వందేమాతర గేయం పూర్తిచేసుకుంది. ఈ జాతీయ గేయం యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. స్వాతంత్ర సమయంలో రచించ బడినటువంటి ఈ వందేమాతర గేయం ఎంతోమంది స్వాతంత్ర పోరాటం చేసిన వ్యక్తులలో స్ఫూర్తిదాయకంగా నిలిచింది. వందేమాతర గేయంలో ఈ యొక్క భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపం మరియు పుణ్య నదులు దేవి దేవతలను మునులు ఋషులు వేదాలను మరియు భారతీయ గొప్పతనాన్ని బకింగ్ చంద్ర చటర్జీ గారు ఈ యొక్క గేయ రూపంలో తెలియజేయడం జరిగింది. భారత దేశ జాతీయ గేయాన్ని పూర్తిగా విద్యార్థులు నేర్చుకుని ఈ యొక్క గేయ రచనలో ఉన్నటువంటి స్వరూపాన్ని అందరూ తెలుసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కని దత్తు రాములు , బిజెపి సీనియర్ నాయకులు శివన్నగారి .నవీన్ కుమార్, బొల్లు గణేష్, పాఠశాల అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.లింగంపేట బాయ్స్ హై స్కూల్ మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో వందేమాతరం రచించి 150వ సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వందేమాతరాన్ని సామూహికంగా ఆలపించడం జరిగింది. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్లి గారు మాట్లాడుతూ వందేమాతరాన్ని 1875 నవంబర్ 7వ తేదీనా శ్రీ బంకింగ్ చంద్ర చటర్జీ రచించడం జరిగింది 2025 నవంబర్ 7 తేదీ నాటికి 150 సంవత్సరాలు వందేమాతర గేయం పూర్తిచేసుకుంది. ఈ జాతీయ గేయం యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. స్వాతంత్ర సమయంలో రచించ బడినటువంటి ఈ వందేమాతర గేయం ఎంతోమంది స్వాతంత్ర పోరాటం చేసిన వ్యక్తులలో స్ఫూర్తి దాయకంగా నిలిచింది. వందేమాతర గేయంలో ఈ యొక్క భారతదేశం యొక్క భౌగోళిక స్వరూపం మరియు పుణ్య నదులు దేవి దేవతలను మునులు ఋషులు వేదాలను మరియు భారతీయ గొప్పతనాన్ని బకింగ్ చంద్ర చటర్జీ గారు ఈ యొక్క గేయ రూపంలో తెలియజేయడం జరిగింది. భారత దేశ జాతీయ గేయాన్ని పూర్తిగా విద్యార్థులు నేర్చుకుని ఈ యొక్క గేయ రచనలో ఉన్నటువంటి స్వరూపాన్ని అందరూ తెలుసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కని దత్తు రాములు గారు, బిజెపి సీనియర్ నాయకులు శివన్న నవీన్ కుమార్, బొల్లు గణేష్, పాఠశాల అధ్యాపకులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణిలో నేడు డయల్ యువర్ సీఎండీ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



సింగరేణిలో నేడు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం. సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల మెరుగుదల వంటి అంశాల పై సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల కార్మికులు పాల్గొంటారని ఆంక్షలు లేవని అన్నారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, రక్షణ, వైద్య సేవల పెంపుదలకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఫోన్ ద్వారా పంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అనుకునే కార్మికులు ఈ 040-23311338 నెంబర్ కు కాల్ చేయాల్సి ఉంటుంది అని అన్నారు.

# నైట్ డ్యూటీ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి

ఎం.సుధాకర్, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కేజీబీవీల్లో పనిచేస్తున్న అకౌంటెంట్లకు, వర్కర్లకు నైట్ డ్యూటీలు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా డీఈవో రాజు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూకేజీబీవీ అకౌంటెంట్లకు నైట్ డ్యూటీలు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేజీబీవీలు విజయవంతంగా నడవడంలో టీచింగ్ సిబ్బందితోపాటు అంతకన్నా ఎక్కువ నాన్ టీచింగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. టీచింగ్ సిబ్బందితో పోలిస్తే నాన్ టీచింగ్ , వర్కర్లకు అతి తక్కువ వేతనాలు ఉన్నాయన్నారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. హెచ్ఎంఎస్ విధానంతో అకౌంటెంట్లు పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. కేర్ టేకర్లను నియమించాలనీ, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుంటే, వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోగా, అదనంగా నైట్ డ్యూటీలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం వారిని మరింత ఆందోళనకు గురిచేసిందన్నారు. అకౌంటెంట్లకు ఫైనాన్షియల్ సంబంధమైన విధులు ఉంటాయనీ, అకాడమిక్ బాధ్యతలు టీచింగ్ సిబ్బంది చూస్తారన్నారు. అకౌంటెంట్లకు విద్యార్థులతో ప్రత్యక్ష అనుబంధం పెద్దగా ఉండదనీ, అయిన ప్పటికీ వారికి నైట్ డ్యూటీ కేటాయించడం ఏ విధంగానూ ఉపయోగకరం కాదన్నారు. అందువల్ల అకౌంటెంట్లకు నైట్ డ్యూటీలు చేయాలని ఇచ్చిన ఉత్తర్వును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటికే తీవ్ర పనిభారాన్ని మోస్తున్న వర్కర్లకు కూడా నైట్ డ్యూటీలు వేయడం అన్యాయమన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్ల పోస్టులు లేకపోవడంతో, ఉన్న వర్కర్లకే పనిభారం పెరిగి మానసిక, శారీరక అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. పనికి తగ్గ వేతనం కూడా అందడం లేదన్నారు. వారికి ఓదార్పు లేకపోగా, నైట్ డ్యూటీలు చేయమనడం బాధాకరమన్నారు. అకౌంటెంట్లకు, వర్కర్లు నైట్ డ్యూటీ చేయాలన్న ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు సురేష్, కేజీబీవీ అకౌంటెంట్లు శశికళ, మమత, రజియా, స్వరూప, హిమవర్ష, భవాని , నవనీత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# చెకుముకి సైన్స్ సంబరాలు 2025సైన్స్ పోటీ పరీక్షల్లో జిల్లా స్థాయికి ఎంపికైన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





వేములవాడ పట్టణంలో చెకుముకి సైన్స్ సంబరాలు 2025 మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీ పరీక్షలను తిప్పాపూర్ గవర్న మెంట్ హై స్కూల్ లో నిర్వహించడం జరిగింది ఈ మండల స్థాయి పోటీ పరీక్షలలో కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్లో చదువుతున్న విద్యార్థులు ఈ. వర్షిల్ 10 వ తరగతి, సిహెచ్ రితీష్ కుమార్ 9వ తరగతి, బి మధుప్రియ 8 వ తరగతి విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీ పరీక్షలకు ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్, కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ద రక్షన్ వస్ప్రియా, స్కూల్ టీచర్స్ ఈ విద్యార్థులనుఅభినందించారు మా పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపిక కావడం మాకు ఎంతో సంతోషంగా ఉందని మా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఇంకా ఉన్నత స్థానాలలో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# నెలవారీ సమీక్ష సమావేశంలో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి: నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పిపెండింగ్ లో ఉన్న కేసుల గురించి డి.ఎస్.పి, సిఐ, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించడం జరిగినదిప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి.లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.రోజూ గ్రామాలను సందర్శించి, రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి నెలవారీ సమీక్ష సమావేశంలో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర లి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్ష చేస్తూ,ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో ప్రకారం నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరపాలని తద్వారా బాధితులకు అండగా నిలవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో పాటు విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని,లాంగ్-పెండింగ్ కేసుల ఛేధనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలని ఎస్పీ అదికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎస్.హెచ్.ఓలు తమ ఏరియాలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆ ప్రాంతాలలోని సమస్యలను తెలుసుకోవాలని చెప్పారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, చిన్న ఘటనకైనా సమాచారం వచ్చే విధంగా గ్రామస్థులతో బలమైన సంబం ధాలు ఏర్పాటు చేసుకొనేలా సిబ్బందికి తరచూ తెలియజేయాలి.రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలిక పై నిఘా ఉంచి, తరుచూ చెక్ చేయాలని అన్నారు.బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "పాపిలోన్ డివైస్" లను వినియోగిస్తూ.. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. విమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు నిరంతరం అవగాహన కలిపిస్తూ వారిని చైతన్య పరచలాని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలను రాష్‌గా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎస్పీ గారు సూచించారు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం తగదు అని స్పష్టం చేశారు.డయల్ 100 ద్వారా కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని ఎస్పీ సూచించారు.డీజీపీ నిన్న జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పోలీసులు పార్థీ గ్యాంగులను పట్టుకోవడంలో చూపిన చురుకుదనాన్ని ప్రత్యేకంగా అభినందించారు అని ఎస్పీ తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఫ్రీ ఫెయిర్ ఎన్నికల నిర్వ హణే లక్ష్యం.ప్రతి పోలీస్ అధికారి గ్రామా ల పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి.సోషల్ మీడియాలో అసాం ఘిక ప్రచారంపై పటిష్ట నిఘా ఉంచాలి.చెడు ప్రవర్తన గల వారిపై బైండోవర్ చర్యలు తీసుకోవాలి.పోలీసులు ప్రజలతో మమేకమై సమాచారం సేకరించి, ఎన్నికల వాతావరణాన్ని భద్రంగా ఉంచాల్సిన అవసరం ఉంది అని జిల్లా ఎస్పీ అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి,డీఎస్పీలు శ్రీనివాసరావు,విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదూసుధన్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసియస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.




# వికలాంగులకు ఉచిత ట్రైసైకిళ్ల పంపిణీ

పేదల పక్షానే కాంగ్రెస్ పార్టీ పోరాటం

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

వికలాంగుల కోసం సొంత నిధులతో చంద్రన్న భరోసా ఉచిత ట్రైసైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం నిర్వహించారు. కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇస్రోజివాడ గ్రామానికి చెందిన కడారి లింగం, హరిజనవాడకు చెందిన రాజు వీర్ సింగ్, 36వ వార్డ్‌కు చెందిన కుమ్మరి సుమలతలకు ట్రైసైకిళ్లు అందజేశారు. పేదల పక్షాన నిలబడడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల అంజయ్య, నిమ్మ విజయ్ రెడ్డి, కౌన్సిలర్లు ఊర్దొండ రవి, జూలూరి సుదాకర్, చాట్ల వంశీ, తదితర నాయకులు, యువజన ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలుపై రగడ: రైతులను కించపరిచిన మంత్రి సీతక్క వైఖరిపై మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆగ్రహం!

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

'బిఆర్ఎస్ ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుంది': రామారెడ్డిలో సురేందర్ మాట్లాడుతూ రామారెడ్డి మండలానికి నిన్న పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్క , తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన రైతుల పట్ల ప్రవర్తించిన తీరుపై ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ తీవ్రంగా మండిపడ్డారు. నేడు రామారెడ్డి మండలానికి చేరుకున్న సురేందర్, బాధిత రైతులతో మాట్లాడి వారికి భరోసా ఇచ్చారు.మంత్రి వైఖరిపై మాజీ ఎమ్మెల్యే ఖండన గత కొన్ని వారాలుగా కల్లాల్లో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు తమ సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నించారు. అయితే, రైతుల బాధలను వినకుండా, మంత్రి సీతక్క కర్కశంగా ప్రవర్తించారని జాజాల సురేందర్ ఆరోపించారు."మీరు అసలు రైతులే కారు," అని దూషిస్తూ, "తాగి వచ్చి కావాలనే నన్ను అడ్డుకుంటున్నారని," నిందించడం అత్యంత అమానవీయం అని సురేందర్ అన్నారు. అంతేకాక, అక్కడున్న రైతులపై అక్రమంగా కేసులు పెట్టించడం దారుణమని ఆయన తీవ్రంగా ఖండించారు.రైతులకు బిఆర్ఎస్ అండగా..మాజీ శాసనసభ్యులు సురేందర్ మాట్లాడుతూ, భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో రైతును రాజు చేశారని గుర్తు చేశారు. "నాడు రైతులు పండించిన పంటలను సకాలంలో కొనుగోలు చేసి, వారి ఖాతాలలో డబ్బులను వారంలోపే జమ చేసేవాళ్లం," అని ఆయన ప్రస్తుత పరిస్థితికి, గత ప్రభుత్వ పాలనకు ఉన్న తేడాను వివరించారు."ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో తప్ప, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు కనబడరు," అని సురేందర్ విమర్శించారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, కొనుగోలు కాని ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# డ్రైనేజీలో మృతి దేహం లభ్యం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న కాలవలో అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పట్టణ సిఐ పి విశ్వం ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొవ్వూరు పట్టణానికి చెందిన బొజ్జ సత్యనారాయణ (43) గా గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన పిలుపుమేరకు మాజీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ శుక్రవారం పెద్దేవం గ్రామంలో జరిగింది కార్యక్రమం భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరిస్తూ నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు కి మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అని తోట రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగిరిపల్లి వెంకటరావు గ్రామ కమిటీ అధ్యక్షులు బొట్టు సుబ్బారావు కొవ్వూరు నియోజకవర్గంలో లీగల్ సెల్ అధ్యక్షులు కావాలా నాగేశ్వరరావు మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్ శ్యామకురు సత్యనారాయణ ఎండపల్లి వీర వెంకట సత్యనారాయణ మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఇంటి నాగేశ్వరరావు వేము రామారావు మైలవరపు రాధాకృష్ణ బట్టు బాలాజీ లక్ష్మణ్ రాజేష్ రాజు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపేదల పాలిట వరం సీఎం సహాయనిధి ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల కు మేలు చేయడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన రూ. 3,11,271/- ల విలువ గల చెక్కులు అందజేసిన శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , కూటమి నాయకులు, కలిసి అందజేశారు కొవ్వూరు టౌన్ కి చెంది గుటాల వెంకట సత్యనారాయణ రూ. 1,25, 000/- , పైలా సత్యనారాయణ రూ. 68,606 /-, పెనకనమెట్ట గ్రామానికి చెందిన పసలపూడి సునీతరూ. 35569/- , ్లపాడు గ్రామానికి చెందిన చిడిపిరాజు, , రూ. 82, 096/- అనువార్లకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా అమలు కానీ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ దాయిన రామకృష్ణ కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అర్జలి రామకృష్ణ కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బేతిన నారాయణ వేమగిరి వెంకట్రావు పెనమాక జయరాజు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్ల నాగరాజు కొవ్వూరు మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిరిబొమ్మల నరేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# నాటుసార స్థావరంపై పోలీసులు దాడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి సారా తయారీకి సంబంధించిన 4 వందల లీటర్ల బెల్లపు ఊట సూరయ్య పేట మరియు బీమోలు సరిహద్దు ప్రాంతాల లో ఉందనే విశ్వాస నియమైనా సమాచారం మేరకు తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నాటు సారా స్థావరం పై దాడి చేయగా సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను బట్టీలను సామాగ్రిని డ్రమ్ములను ధ్వంసం చేసినట్టు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

చాగల్లు: క్లీన్ అండ్ గ్రీన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగముగా శుక్రవారం చాగల్లు మండల పరిధిలోని క్లాప్ మిత్రాలు, షెడ్డు శుక్రవారంమిత్రాలకు , చాగల్లు చెత్త సంపద కేంద్రంలో ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఆర్ శ్రీదేవి అధ్యక్షత వహించగా, వసతి సౌకర్యాలు చాగల్లు పంచాయతీ కార్యదర్శి ఎం డి ఆలీ ఏర్పాటు చేశారు. క్లాప్ మిత్ర లు 85 మంది, వివిధ రకాలైనటువంటి 21 ట్రాక్టర్లు, ట్రక్కులు, మూడు చక్రాల బళ్ళు, సహాయంతో చాగల్లు గ్రామపంచాయతీ శివారు ప్రాంతాలతో సహా , విజువల్లీ క్లీన్ నిర్వహించారు. అనంతరం చెత్త సంపద కేంద్రం వద్ద తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానము, ప్రజలతో వ్యవహరించవలసినటువంటి తీరు, ఆరోగ్య పరముగా తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు, క్లాప్ మిత్రా లకు ఉన్నటువంటి హక్కులు, ప్రభుత్వ పరంగా లభించే వసతి సౌకర్యాలు, పథకాలు ,తదితర అంశాలు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవహారిక కర్తగా డిప్యూటీ ఎంపీడీవో ఆర్ శ్రావణ్ కుమార్ వ్యవహరించారు. . ఈ కార్యక్రమానికి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తిలక్ పంచాయతీ కార్యదర్శులు ఎండి ఆలీ, రాకేష్, నరేంద్ర, మూర్తి, సుబ్బలక్ష్మి, కమలావతి, వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# పచ్చదనం పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి గ్రీన్ అంబాసిడర్లంతా మరింత చైతన్యవంతంగా పనిచేసి, గ్రామాలను పరిశుభ్రతలో అద్దం లా తయారు చేయాలని, దానికి అవసరమైన వసతులు సమకూర్చు తామని తాళ్లపూడి ఎంపీడీఓ వేణు గోపాలరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని అన్నదేవరపేట లో గ్రామ పంచాయతీ నందు గ్రామపంచాయతీ కార్యదర్శి డి. ఎస్. సి శ్రీనివాస్ ఆధ్వర్యం లో జరిగిన పచ్చదనం- పరిశుభ్రత గ్రామాలు పై ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ ఎస్. వేణుగోపాల్ రెడ్డి, ఇంచార్జి ఈ.ఓ.పి.ఆర్డీ కె ఎస్. వీరన్న 15 సచివాలయాల గ్రామ కార్యదర్శులు, 15 సచివాలయాల గ్రీన్ అంబాసిడర్స్, గ్రీన్ గార్డ్స్, ఎం.ఆర్.సి రవి ప్రకాష్ పాల్గొన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ అన్నదేవరపేట గ్రామాన్ని సూపర్ శానిటేషన్ లో భాగంగా గ్రామంలో ఉన్న చెత్త కుప్పలను గుర్తించి వాటిని తొలగించారని, అలాగే గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి మహిళలకు తడి చెత్త మరియు పొడి చెత్త వేరుచేసి గ్రీన్ అంబాసిడర్స్ కి ఎలా ఇవ్వాలో అవగాహన కల్పించారన్నారు. చెత్త సంపద కేంద్రం దగ్గర గ్రీన్ అంబాసిడర్స్ కి, గ్రీన్ గార్డ్స్ కి విధుల్లో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన వ్యక్తి గత జాగ్రత్తలు, గార్బేజ్ కలెక్షన్ చేయాలో గ్రీన్ అంబాసిడర్స్ కి వివరించారు. పరిశుభ్రత మరియు పచ్చదనంపై అవగాహన కల్పించారు. ముందుగా గాంధీజీ, అంబేద్కర్ చిత్ర పటాలకు నివాళులు అర్పించి అంబాసిడర్లకు శిక్షణ ప్రారంభించారు.



# హిడ్మా ఎన్కౌంటర్ పై న్యాయవిచారణ జరిపించాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు మాహి హిడ్మా తదితరుల బూటకపు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తి చేత సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఆర్డిఓ కార్యాలయ కె ఆర్ సి తాసిల్దార్ పి అచ్యుత కుమారి కు మెమోరను సమర్పించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది నంబూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ “ పట్టుబడిన వారిని కాల్చి చంపడం అనేటటువంటిది చట్టరీత్యా నేరమని రాజ్యాంగ వ్యతిరేకమని” అన్నారు తక్షణం మాహి హిడ్మా తదితరుల ఎన్కౌంటర్ పై సుప్రీం కోర్టు న్యాయమూర్తి చేత సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో అదుపులో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి మరియు అగ్రనేతలు ఉన్నట్లుగా వార్తలు వస్తున్నాయి.తక్షణం పోలీసుల అదుపులో ఉన్నటువంటి వారి అందర్నీ కూడా కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేశారు. మావోయిస్టు శాంతి చర్చలుకి ముందుకు వచ్చారని ప్రశాంత వాతావరణం కల్పించడం ద్వారా మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఒరిస్సా ఛత్తీస్గడ్ జార?ండ్ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతి చర్చలు జరుపు తామని ముందుకు వచ్చి వారిని వేటాడి వెంటాడి చంపటం అత్యంత నీచమైన పాసిస్ట్ చర్యని ఆయన అన్నారు. ఆపరేషన్ కగారు పేరుతో జరుపుతున్నటువంటి హత్యలు అత్యంత అమానవీయం, సమాజానికి అత్యంత ప్రమాదకరమైన అని ఆయన అన్నారు. భారత రాజ్యాంగ పాలన వ్యతిరేకం అని ఆయన పేర్కొన్నారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం, అధినేతలైన మోడీ షాలు జనజీవన స్రవంతి లోకి రమ్మని మావోయిస్టులు ఆహ్వానిస్తూనే వారు చర్చల ద్వారా సమస్య పరిష్కరిద్దాం మాకు ఒక అవకాశం ఇవ్వండి అని కోరుతుంటే అవకాశం ఇవ్వకుండా వేటాడి వెంటాడి చంపటం ప్రజాస్వామ్య వ్యవస్థని అపహాస్యం చేయటం ఆయన అన్నారు అత్యంత దుర్మార్గంగా ఆపరేషన్ కగారు పేరుతో పాలకులు ఈ దేశ పౌరులు అయినటువంటి ఆదివాసీలను మావోయిస్టును చంపుతుంటే మౌనంగా చూస్తూ ఉండకూడదని ఆయన కోరారు. తక్షణం సుప్రీంకోర్టు హైకోర్టు స్పందించి ఈ కగార్ ఆపరేషన్ పేరుతో జరుగుతున్నటువంటి దారుణమైన మానవ హననాన్ని నిలుపు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తదితరులు ఎన్కౌంటర్ను తిప్పిరి తిరుపతి దేవిజీలను ఎస్ఐబి కంట్రోల్లో ఉంచుకున్నారు అనే వార్తల పైన సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకుని సమగ్ర న్యాయవిచారణ జరపాలని ఆయన సుప్రీంకోర్టుకు




విజ్ఞప్తి చేశారు. తూర్పుగోదావరి జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట నాయుడు మాట్లాడుతూ దండకారణ్య ప్రాంతంలో ఉన్నటువంటి అటవీ సంపదను సహజ వనరులను అధానీ అంబానీలకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగార్ పేరుతో దారుణ మారణ కాండను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయని ఇది అత్యంత అ ప్రజాస్వామిక చర్య అన్నారు. తక్షణం కగార్ ఆపరేషన్ నిలుపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. .మావోయిస్టులను ఆదివాసీలను అంతమొందిస్తే నూతన ప్రజాస్వామిక విప్లవ భావజాలం అంతరించిపోదని ఆయన స్పష్టం చేశారు.ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మస్తాన్ మాట్లాడుతూ 2024 నుండి ఆపరేషన్ కగారు పేరుతోటి 500 మంది ఆదివాసీలను మావోయిస్టులను చంపేశారని ప్రభుత్వ సాయుధ బలగాలు ఎన్కౌంటర్లు పేరుతో హత్యలు చేయడం చట్టబద్ధమైన హక్కుగా భావిస్తున్నారని అన్నారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్యని ఆయన ఆరోపించారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జల్లి సత్తిబాబు మాట్లాడుతూ అమాయక ఆదివాసీలను, రావోయిస్టులను తమ అదుపులో ఉంచుకుని తీవ్రంగా వేధింపులకు గురిచేస్తూ చిత్రహింసలు పెడుతూ చంపేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు ఈమని మల్లిక మాట్లాడుతూ ఎంతోమంది గిరిజన మహిళలను ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపుతున్నారని ఇది అత్యంత బాధా కరమని అన్నారు. మావోయిస్టుల ఉద్యమం సామాజిక, రాజకీయ, సాంఘిక అంశంగా పరిగణించి వారితో చర్చలు జరపాలని అన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ బూటకపు ఎన్కౌంటర్లు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎన్కౌంటర్లపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతా ఆలాపన వేడుకలు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

వందేమాతరం గీతం ప్రచురించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో వందేమాతరం గీతా ఆలాపన వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో వందేమాతరం నినాదం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిందని, బ్రిటిష్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వందేమాతరం గీతాన్ని గుండెల్లో నింపుకుని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు దీక్షితులు, సంజీవరావు, జనార్ధన్, వంజరీ వెంకటేష్, రంజిత్, దుర్గం మల్లేష్, లక్ష్మణ్, రాజయ్య, రవి, వినయ్, మహేందర్, రాము, ప్రవీణ్, సత్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి ఉన్నత పాఠశాలలో పాఠశాల సముదాయాల మీటింగ్ నిర్వహించడం జరిగినది ఇందులో మండలంలో ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన సమయంలో ప్రభుత్వానికి విన్నవిస్తున్న విషయం ఏమనగా ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తి నిర్వహిస్తు ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉపాధ్యాయులను టెట్ పాస్ ఔతేనే ఉద్యోగాలు ఉంటాయి లేదా ఊడిపోతాయని అనడం చాలా బాదాకరమని కావున ప్రభుత్వం సర్వీస్ ఉపాధ్యాయుల న్యాయమైన కోరికను మన్నించి టెట్ మినహాయింపును ఇవ్వాలని చందుర్థి మండల ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎడ్ల కిషన్ తాటికింద సంజీవ్ సిగిరెడ్డి జలెందర్ కటుకూరి ముఖేష్ గడప రఘుపతిరావు రమేష్ లింగయ్య శ్రీనివాస్ సురేష్ ప్రసాద్ రావు గణేష్ మదుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



# ఉపరితల ఆవర్తన ప్రభావం

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు

అమరావతి,నీలగిరి వార్త ప్రతినిధి

వాతావరణంలో నెలకొన్న పరిస్థితుల ప్రభావంతో ఏపీలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారంకి దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ తర్వాత 48 గంటల్లో పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని వివరించారు.

# ప్రజల సంక్షేమం, భద్రత కోసం పోలీసులు - డీసీపీ ఏ. భాస్కర్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా నెన్నెల్ మండలంలోని ఖర్జీ గ్రామంలో శుక్రవారం పోలీస్ అధ్వర్యంలో గిరిజన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరై దుప్పట్లను పంపిణీ చేశారు. డీసీపీ భాస్కర్ మాట్లాడుతు చలి తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో నీరు పేదల కోసం అమెరికాలో స్థిరపడిన గుడిమల్ల మమత సహకారంతో 150 దుప్పట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా పోలీస్ అధికారులు స్వయంగా గిరిజన గ్రామాలను సందర్శించి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలుసుకొని, స్థానిక ప్రజల సంక్షేమం, భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ ముందు ఉంటారని అన్నారు. ప్రజల అండతో పోలీస్ వ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక సేవలో పోలీసులు ఎప్పుడూ ముందు ఉంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దుప్పట్లను డొనేట్ చేసిన గుడిమల్ల మమతకు డీసీపీ మంచిర్యాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సి.ఐ సి హేచ్ హనోక్, నెన్నెల్ ఎస్.ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# కేంద్రం పై కాంగ్రెస్ పోరాడాలి - బీసీ నేతలు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ వడ్డేపల్లి మనోహర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ల శ్రీనివాస్ అధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్, శ్రీనివాస్ మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ దీక్షలతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి పార్లమెంటులో బీసీ బిల్లు పై చర్చ పెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. లేని యెడల డిసెంబర్ మొదటి వారంలో వేలాది మందితో డిల్లీలో నిరసనలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పోతున్నామని ప్రభుత్వం ప్రకటించడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీకి అఖిల పక్షంతో వెళ్లాలని పార్లమెంట్ వేదికగా కాంగ్రెస్ కేంద్రం పై పోరాడడానికి రాజకీయ కార్యచరణ చేయాలని అన్నారు. కేంద్రంపై పోరాడకుండా స్థానిక ఎన్నికలు వెళ్తే బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిన అపకీర్తిని మూటగట్టుకుంది అని బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం పై బీసీల తిరుగుబాటు బహుట తప్పదన్నారు. బీసీ ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్న బీసీల హక్కులు ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మందమర్రి నాయకులు పోలు శ్రీనివాస్, బీసీ జేఏసీ నాయకులు కట్కోజుల రమణాచారి, తడి గొప్పల రవి రాజా, బేరా వేణుగోపాల్, మడ్డి వేణుగోపాల్ గౌడ్, ఎండి ఖలీల్, యోగానంద రావు, కమలాకర్ పాల్గొన్నారు.

